PRGI NO: APTEL/26/A1204

# కింగ్

డైలీ న్యూస్ పేపర్

King Daily News Paper

విజయవాడ,హైదరాబాద్ సంపుటి 01 సంచిక 68 ఎడిటర్ : కలిదిండి రఘురామ రాజు శనివారం 13 జూన్ 2026 వెల -3 పేజీలు -8

## తెలంగాణకు రెండు రోజుల వర్ష సూచన.. పలు జిల్లాలకు వాతావరణ శాఖ హెచ్చరిక

తెలంగాణలో నేడు, రేపు భారీ వర్షాలకు అవకాశం

నల్గొండలో రికార్డుస్థాయి వర్షపాతం.. హైదరాబాద్‌లో ట్రాఫిక్ కష్టాలు

ఒకే సమయంలో వర్షాలు, తీవ్ర వడగాల్పులతో రాష్ట్రంలో విచిత్ర పరిస్థితి

అప్రమత్తంగా ఉండాలంటూ ప్రజలకు అధికారుల హెచ్చరిక

తెలంగాణ

తెలంగాణలో వాతావరణం విచిత్రంగా మారింది. ఒకవైపు నైరుతి రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు కురుస్తుండగా, మరోవైపు తీవ్రమైన వడగాల్పులు, అధిక ఉష్ణోగ్రతలు ప్రజలను ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. రాబోయే రెండు రోజుల పాటు (శని, ఆదివారాలు) రాష్ట్రంలోని ఉత్తర, దక్షిణ, మధ్య తెలంగాణ జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. నైరుతి రుతుపవనాలు చురుగ్గా కదులుతుండటంతో రాబోయే 48 గంటలు అత్యంత కీలకమని అధికారులు పేర్కొన్నారు. ముఖ్యంగా నిజామాబాద్, జగిత్యాల, నల్గొండ, సూర్యాపేట, ఖమ్మం, రంగారెడ్డి జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురిసే సూచనలున్నాయని తెలిపారు

## దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం

# ‘రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం

**అన్నీ తాకట్టు పెట్టేవాళ్లకు మాట్లాడే అర్హత లేదు**

**డబుల్ ఇంజిన్ సర్కార్ ఫలితాలు చూస్తున్నాం**

**: చంద్రబాబు**

**స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నాం**

**- అన్నీ తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదు**



2

## కొత్త ఎంపీలకు మంత్రి లోకేశ్ దిశానిర్దేశం.. ఏపీ ప్రయోజనాలే లక్ష్యంగా పనిచేయాలని సూచన

**కొత్తగా ఎన్నికైన రాజ్యసభ సభ్యులతో మంత్రి నారా లోకేశ్ భేటీ**

**చింతకాయల విజయ్, సాన సతీశ్, భాష్యం రామకృష్ణకు అభినందనలు తెలిపిన లోకేశ్**

**పార్లమెంటులో ఏపీ ప్రజల వాణిని బలంగా వినిపించాలని సూచన**



2

## సురేశ్ కుటుంబానికి సహాయసహకారాలు

**- అధికారులను ఆదేశించిన సీఎం చంద్రబాబు**


**ఒమన్ తీరంలో అమెరికా జరిపిన దాడుల్లో విశాఖకు చెందిన మెరైన్ ఇంజనీర్ మృతి**

**- పట్నాల సురేశ్ మృతిపై విచారం వ్యక్తం చేసిన సీఎం**

**- ప్రభుత్వం తరపున సహాయ సహకారాలను అందించాలని ఆదేశం**

విశాఖ

అమెరికా క్షిపణి దాడితో విశాఖకు చెందిన చీఫ్ ఇంజనీర్ పట్నాల సురేశ్ మృతి చెందడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు విచారం వ్యక్తం చేశారు. సురేశ్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం తరపున



2

## తెలంగాణలో రాజకీయాలు చేసే స్వేచ్ఛ పవన్ కల్యాణ్‌కు ఉంది: రేవంత్ రెడ్డి

**ఇటీవల పవన్ సభకు అనుమతి నిరాకరించిన**



**తెలంగాణ ప్రభుత్వం**

**శాంతిభద్రతలను దృష్టిలో ఉంచుకుని తీసుకున్న నిర్ణయమే అన్న రేవంత్**

**ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి రాజకీయ పార్టీకి, ప్రతి నాయకుడికి సమాన అవకాశాలు ఉన్నాయని వ్యాఖ్య**

తెలంగాణ

2

## ప్రజలు మాకు కేవలం అధికారం ఇవ్వలేదు - బాధ్యత అప్పగించారు: పవన్ కల్యాణ్

**- జనసేన 21 స్థానాలకు పరిమితమైతే విమర్శించారు, కానీ వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించాం - గ్రామ సమస్యలకు ఆ గ్రామంలోనే పరిష్కారం దొరకాలి**

తిరుపతి

“ఒక వ్యవస్థ బలహీనపడినప్పుడు కోల్పోయేది డబ్బు కాదు, ప్రజల నమ్మకం. వ్యవస్థ న్యాయం

2



## ‘మనది గూగుల్-వాళ్లది గొడ్డలి‘ - ‘రప్పా రప్పా‘ అంటే చూస్తూ ఊరుకునేది లేదు: మంత్రి లోకేశ్

**వైఎస్సార్సీపీకి ‘క్రెడిట్ చోరీ డిజార్డర్‘ జబ్బు ఉందంటూ ఎద్దేవా**

**- తిరుపతిలో దద్దరిల్లిన కూటమి విజయోత్సవ సభ**

**- మనది గూగుల్, కియా, క్రెడిబిలిటీ అయితే, వాళ్లది గొడ్డలి, కిడ్నాప్, క్రిమినాలిటీ**

తిరుపతి

వైఎస్సార్సీపీ అధినేత వైఎస్ జగన్ పేరులో ఉన్న ‘జీ‘ అక్షరాన్ని చూసి ఆయన ‘జెన్-జీ‘ అనుకుంటున్నారని, కానీ ఆ ‘జీ‘ అంటే జెన్-జీ కాదు, ‘గొడ్డలి‘ అని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. జగన్‌కు ‘సీసీడీ‘ అంటే ‘క్రెడిట్ చోరీ డిజార్డర్‘ అనే వింత జబ్బు ఉందంటూ వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రానికి ఏ ప్రాజెక్టు వస్తున్నా ఓర్వలేక, అన్నీ తానే తెచ్చినట్లు జగన్ అబద్ధాలు ప్రచారం చేసుకుంటున్నారని మండిపడ్డారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి విజయవంతంగా రెండేళ్లు పూర్తి చేసుకున్న సందర్భంగా చంద్రగిరి నియోజకవర్గం దామినేడు సమీపంలో ‘రెండేళ్ల నమ్మకం-అభివృద్ధి,

2



## రాష్ట్రవ్యాప్తంగా వైయస్ఆర్‌సీపీ నిరసనల హోరు

**“చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు”**

**175 నియోజకవర్గాల్లో వైయస్ఆర్‌సీపీ ఆధ్వర్యంలో భారీ ప్రదర్శనలు**

**నల్ల బెలూన్స్ ఎగురవేత..టీడీపీ మేనిఫోస్టో, దిష్టిబొమ్మల దహనం**

తాడేపల్లి :

“చంద్రబాబు వెన్నుపోటుకు రెండేళ్లు” పేరుతో వైయస్ఆర్‌సీపీ చేపట్టిన రాష్ట్రవ్యాప్త నిరసన కార్యక్రమాలు ఆంధ్రప్రదేశ్ అంతటా హోరెత్తించాయి. రాష్ట్రంలోని 175 నియోజకవర్గాల్లో భారీ ర్యాలీలు, ఆందోళనలు నిర్వహిస్తూ పార్టీ శ్రేణులు ప్రభుత్వ విధానాలపై నిరసన గళం వినిపించాయి. పలుచోట్ల పోలీసుల ఆంక్షలు, అడ్డంకులు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి వైయస్ఆర్‌సీపీ నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున రోడ్డెక్కారు. మహిళలు, రైతులు, నిరుద్యోగ యువత, డీఎస్సీ బాధితులు స్వచ్ఛందంగా నిరసన కార్యక్రమాల్లో పాల్గొని ప్రభుత్వ వైఖరిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా నిర్వహించిన ర్యాలీల్లో ఇంధన ధరల పెరుగుదల, నిత్యావసర వస్తువుల ధరల భారం, డీఎస్సీ-2025లో జరిగినట్లు ఆరోపిస్తున్న అక్రమాలు, నిరుద్యోగ సమస్యలు తదితర అంశాలపై ప్లకార్డులు ప్రదర్శించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ప్రభుత్వం విఫలమైందంటూ నిరసనకారులు నినాదాలు చేశారు. ఈ సందర్భంగా వైయస్ఆర్‌సీపీ నాయకులు మాట్లాడుతూ, రెండేళ్ల పాలనలో ప్రజల ఆశలను ప్రభుత్వం నెరవేర్చలేకపోయిందని విమర్శించారు. మహిళలు, రైతులు,



2

## నిరుద్యోగులకు శుభవార్త: ఏపీలో 529 వైద్య పోస్టుల భర్తీకి ప్రకటన

**ఏపీలో 419 స్టాఫ్ నర్సు పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదల**

**కాంట్రాక్టు పద్ధతిలో ఉద్యోగాల భర్తీకి ఆరోగ్య శాఖ ప్రకటన**

**ఫార్మసిస్ట్, మల్టీ రిహాబిలిటేషన్ వర్కర్ పోస్టులు కూడా భర్తీ**

**జూన్ 13 నుంచి 30వ తేదీ వరకు దరఖాస్తుల స్వీకరణ**

**ప్రభుత్వ ఆసుపత్రులు, యూపీహెచ్‌సీలలో ఖాళీల భర్తీ**

అమరావతి



2

## దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నాం

తిరుపతి

స్వర్ణాంధ్రే శ్వాసగా పాలన సాగిస్తున్నామని ముఖ్యమంత్రి చంద్రబాబు అన్నారు. హామీల అమలుతో నిజాయితీ నిరూపించుకుంటున్నామని తెలిపారు. సంపద సృష్టిస్తేనే సంక్షేమం గురించి చెప్పాలి, ఆదాయాన్ని పెంచేవాళ్లకే సంక్షేమం పంచే అధికారం ఉంటుందని అన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలో సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తున్నామన్నారు. అన్నీ తాకట్టు పెట్టే వాళ్లకు రాష్ట్రం గురించి మాట్లాడే అర్హత లేదని స్పష్టం చేశారు.

గత ప్రభుత్వంలో ఎమ్మార్వో ఆఫీసు, ఆసుపత్రులను కూడా తాకట్టు పెట్టారని చంద్రబాబు గుర్తు చేశారు. ఏపీలో కూటమి ప్రభుత్వం ఏర్పడి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా 'రెండేళ్ల నమ్మకం, అభివృద్ధి, సంక్షేమం' పేరుతో తిరుపతి సమీపంలోని దామినేడులో ఏర్పాటు చేసిన బహిరంగ సభలో సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కల్యాణ్, మంత్రి లోకేశ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు మాధవ్, కూటమి నేతలు పాల్గొన్నారు. అలాగే కేంద్ర మంత్రులు రామ్మోహన్ నాయుడు, పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు.

నా రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే : ఈ సందర్భంగా సీఎం చంద్రబాబు మాట్లాడుతూ, "నా రాజకీయ ప్రయాణం తిరుపతిలోనే మొదలు పెట్టా. ఇదే రోజున నాలుగోసారి ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశా, రెండేళ్లయింది. రాష్ట్రాన్ని గెలిపిద్దామని 2024 ఎన్నికల్లో మోదీ, పవన్, నేను కలిశాం. ప్రజల ఆశీర్వాదంతో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చింది. విభజన వల్ల కొంత నష్టపోతే, గత ప్రభుత్వం వల్ల పూర్తిగా నష్టపోయాం.

2019లో ప్రజావేదిక కూల్చివేతతో విధ్వంసం ప్రారంభమైంది. విధ్వంస పాలన వల్ల వ్యవస్థలన్నీ నిర్వీర్యమయ్యాయి. గత ప్రభుత్వ విధ్వంసంతో పారిశ్రామికవేత్తలు రాష్ట్రం నుంచి వెళ్లిపోయారు. తప్పుడు కేసులు పెట్టి జైళ్లకు పంపి వేధించారు. ఒక్క నోటీసు కూడా ఇవ్వకుండా నన్ను 53 రోజులు జైల్లో ఉంచారు. పవన్ కల్యాణ్‌ను అడుగడుగునా అడ్డుకొని వేధించారు. మూడు రాజధానుల పేరుతో మూడుముక్కలాట ఆడి చిచ్చు పెట్టారు" అని చంద్రబాబు విమర్శించారు.

వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ : ఎన్నికల్లో విజయం చూసి పొంగిపోలేదు, రాష్ట్ర దుస్థితి చూసి కుంగిపోలేదని చంద్రబాబు అన్నారు. హంద్రీనీవా పూర్తి చేసి కుప్పానికి నీళ్లు తీసుకొచ్చామని గుర్తుచేశారు. ఈ ఏడాది కల్యాణి డ్యామ్‌కు నీరు తీసుకొచ్చి, శ్రీశైలం మల్లన్న, తిరుపతి వెంకన్నను కలుపుతామన్నారు. అన్ని రంగాలపై ఏడు శ్వేతపత్రాలు విడుదల చేశాం, ప్రజా ప్రభుత్వం నడిపించే వ్యక్తిగా అన్ని వివరాలు బహిర్గతమే ఉంటాయన్నారు. డబుల్ ఇంజిన్ సర్కారు వల్ల ప్రయోజనాలు ఇవాళ చూస్తున్నామని తెలిపారు. వెంటిలేటర్‌పై ఉన్న రాష్ట్రానికి ఆక్సిజన్ ఇచ్చి కేంద్రం బతికించిందని తెలిపారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా, ఇచ్చిన హామీలు నెరవేరుస్తున్నామన్నారు.

"పోలవరం, అమరావతి, విశాఖ స్టీల్ ప్లాంట్, రైల్వే జోన్ సహా అనేక విషయాల్లో కేంద్రం అండగా నిలిచింది. విశాఖ, అమరావతి, తిరుపతి కేంద్రంగా అన్ని జిల్లాలను అభివృద్ధి చేస్తున్నాం. అన్ని నియోజకవర్గాలను అభివృద్ధి చేస్తాం. ఎన్టీఆర్ భరోసా దేశంలోనే అతిపెద్ద సంక్షేమ కార్యక్రమం. గిట్టుబాటు ధర లేకపోతే రైతులను ఆదుకునే కార్యక్రమాలు చేస్తున్నాం. పీ4 ద్వారా ఆర్థిక అసమానతలు తగ్గిస్తున్నాం. ఓటమి ఎరుగని నాయకుడు నరేంద్రమోదీ. గుజరాత్, ఢిల్లీలో మోదీ అనేక కార్యక్రమాలు చేయగలిగారు. 12 ఏళ్లలో ప్రధాని మోదీ సారథ్యంలో దేశం అభివృద్ధివైపు దూసుకెళ్లింది". –చంద్రబాబు, సీఎం

## ప్రజలు మాకు కేవలం అధికారం ఇవ్వలేదు - బాధ్యత అప్పగించారు: పవన్ కల్యాణ్

చేయకపోతే అన్నీ సమస్యలే. అహంకారం, విధ్వంసంపై ప్రజాస్వామ్యం సాధించిన చారిత్రక విజయం ఇది" అని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ ఉద్ఘాటించారు. కులాలు, ప్రాంతీయత పరిమితులు దాటితేనే నిజమైన అభివృద్ధి సాధ్యమవుతుందని ఆయన స్పష్టం చేశారు. ఏపీ పునర్నిర్మాణం కోసమే కూటమి ఏర్పడిందని, ఇది అధికారం పంచుకోవడానికి కాదు, బాధ్యతలు పంచుకోవడానికి అని ఆయన చెప్పారు. తిరుపతి జిల్లా దామినేడు సమీపంలో 'రెండేళ్ల నమ్మకం–అభివృద్ధి, సంక్షేమం' నినాదంతో నిర్వహించిన బహిరంగ సభలో ఆయన మాట్లాడారు.

రాజ్యాంగం చదివాను, వాస్తవాలు తెలిశాయి : తాను పంచాయతీరాజ్ శాఖ బాధ్యతలు చేపట్టాక రాజ్యాంగం, చట్టాలను క్షుణ్ణంగా చదివానని పవన్ తెలిపారు. ఆ తర్వాత గ్రామాల్లో పరిస్థితులు ఎలా ఉన్నాయో గమనించారు. అప్పుడు ఎన్నో కఠోర వాస్తవాలు తెలిశాయన్నారు. "గ్రామాల్లో కనీసం బ్లీచింగ్ పౌడర్ కొనుగోలు చేయడానికి కూడా డబ్బుల్లేవని మొదటి సమస్య విన్నాను. గ్రామ పంచాయతీలకు రావాల్సిన నిధులు ఎప్పుడో ఆగిపోయాయని తెలిసింది. నిధులు లేకపోవడంతో గ్రామస్థాయి పరిపాలన తీవ్రంగా బలహీనపడిందని అధికారులు వాపోయారు. నిధుల కొరతతో పాటు, ఎవరి బాధ్యతలు ఏమిటనే దానిపై కూడా కనీస స్పష్టత లేకపోయింది" అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

గ్రామాల నుంచే నాయకత్వం రావాలి : గ్రామస్థాయి వ్యవస్థ బలోపేతానికి ప్రభుత్వం అత్యంత నిబద్ధతతో పని చేస్తోందని పవన్ స్పష్టం చేశారు. గ్రామ సమస్యలకు పరిష్కారం ఆ గ్రామంలోనే జరగాలని ఆయన ఆకాంక్షించారు. గ్రామస్థాయిలో పూర్తికావాల్సిన పనులు ఎట్టి పరిస్థితుల్లోనూ మండల స్థాయికి వెళ్లకూడదని స్పష్టం చేశారు. "గ్రామాల నుంచి బలమైన నాయకత్వం రావాలి. అప్పుడే మార్పు మొదలవుతుంది. రైతు ఆశలు, మహిళల ఆత్మవిశ్వాసం, యువత ఉపాధి, ఇవన్నీ గ్రామ పంచాయతీ ద్వారానే ప్రారంభం కావాలి. పంచాయతీరాజ్ సంస్కరణల కోసం గతంలో ఎన్నో కమిటీలు వచ్చాయని పవన్ గుర్తు చేశారు.

విమర్శించిన వారే ఆశ్చర్యపోయారు : ఎన్నికల సమయంలో పొత్తుల గురించి పవన్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

"కూటమిలో భాగంగా జనసేన కేవలం 21 సీట్లతో సర్దిపెట్టుకున్న సందర్భంలో చాలామంది విమర్శించారు. కానీ, ప్రజల ఆశీర్వాదంతో మేము వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించాం. పోటీ చేసిన ప్రతి చోటా గెలిచాం. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీని ఇప్పుడు అమలు చేస్తున్నాం. రెండేళ్ల క్రితం ప్రజలు మాకు కేవలం అధికారం ఇవ్వలేదు, బాధ్యత అప్పగించారు". –పవన్‌కల్యాణ్, ఉప ముఖ్యమంత్రి

ప్రజలు కేవలం ఓటేయరు, చరిత్ర రాస్తారు : ప్రజాస్వామ్యంలో అంతిమ న్యాయనిర్ణేతలు ప్రజలే అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. "ప్రజలు కేవలం ఓటు మాత్రమే వేయరు. వాళ్లు చరిత్రను కూడా రాస్తారు. ప్రజలు మౌనంగా కనిపించినా సరే, సమయం వచ్చినప్పుడు ఆ చరిత్రను మార్చగలరని నిరూపించారు. 2024 ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పుతో రాష్ట్రానికి మళ్లీ కొత్త ఆశలు వచ్చాయి. ఆ తీర్పు రానున్న ఒక తరం భవిష్యత్తుకు గొప్ప నమ్మకం కలిగించింది. ఈ చారిత్రక విజయానికి కారణమైన ప్రతి ఒక్కరికీ నా కృతజ్ఞతలు" అని పవన్ తెలిపారు.

'స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాం' : జాతీయ రాజకీయాలు, రాష్ట్ర ప్రయోజనాలపైనా పవన్ కల్యాణ్ మాట్లాడారు. ఎన్నికైన ప్రధానిగా నిరంతరాయంగా సుదీర్ఘకాలం కొనసాగుతున్న నరేంద్ర మోదీకి ఆయన అభినందనలు తెలిపారు. "ఎన్డీయే పక్షాల సమష్టి కృషితో విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ కాకుండా ఆపగలిగాం. అయితే, దురదృష్టవశాత్తు స్టీల్ ప్లాంట్‌లో ప్రమాదం జరిగి 8 మంది ప్రాణాలు కోల్పోవడం బాధాకరం" అన్నారు. ఆ దుర్ఘటన జరిగినందు వల్లే, 9వ తేదీన జరగాల్సిన ఈ కార్యక్రమాన్ని వాయిదా వేసి ఇవాళ జరుపుకుంటున్నామని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

## రాష్ట్రవ్యాప్తంగా వైయస్ఆర్‌సీపీ నిరసనల హోరు

విద్యార్థులు, యువత సహా అన్ని వర్గాల ప్రజలు తీవ్ర నిరాశకు గురయ్యారని పేర్కొన్నారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన ఈ నిరసన కార్యక్రమాలు ప్రజల నుంచి విశేష స్పందన పొందాయని, ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై జనాగ్రహం కట్టలు తెంచుకుంటోందని వైయస్ఆర్‌సీపీ నాయకులు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం తమ పోరాటం మరింత ఉధృతంగా కొనసాగుతుందని స్పష్టం చేశారు.

## 'మనది గూగుల్-వాళ్లది గొడ్డలి' - 'రప్పా రప్పా' అంటే చూస్తూ ఊరుకునేది లేదు: మంత్రి లోకేశ్

సంక్షేమం' నినాదంతో భారీ బహిరంగ సభ నిర్వహించారు.

'మనది గూగుల్, వాళ్లది గొడ్డలి' : గత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వ అరాచకాలకు, ప్రస్తుత కూటమి సుపరిపాలనకు ఉన్న వ్యత్యాసాన్ని మంత్రి లోకేశ్ ప్రాసలతో వివరిస్తూ పంచు డైలాగులు పేల్చారు. "మనది గూగుల్ సంస్కృతి అయితే, వాళ్లది గొడ్డలి సంస్కృతి. మనది ఫైటర్ జెట్ వేగం అయితే, వాళ్లది ఫ్యాక్షన్ రాజకీయం. మనది కియా లాంటి బ్రాండ్ అయితే, వాళ్లది కిడ్నాప్‌ల సంస్కృతి. మనది క్రెడిబిలిటీ (విశ్వసనీయత) అయితే, వాళ్లది క్రిమినాలిటీ (నేరపూరిత బుద్ధి)" అని అన్నారు. రాష్ట్రంలో ప్రస్తుతం ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ, వెనకడుగు వేయకుండా ప్రజలకు ఇచ్చిన హామీలన్నింటినీ కూటమి ప్రభుత్వం నెరవేరుస్తోందని లోకేశ్ స్పష్టం చేశారు. రెడ్ బుక్ పని చేసుకుంటూ పోతుంది : వైఎస్సార్‌సీపీ నేతలు ఇంకా అహంకారంతో మాట్లాడుతున్నారని మంత్రి లోకేశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇంకా ఎవరైనా 'రప్పా రప్పా' అంటూ రెచ్చిపోతే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు. 'రెడ్ బుక్' అనేది చట్ట ప్రకారం తన పని తాను చేసుకుంటూ పోతుందని స్పష్టం చేశారు. వైఎస్సార్‌సీపీ నేతలు చేసిన అరాచకాలను చూస్తూ కూటమి ప్రభుత్వం మౌనంగా ఉండదని చెప్పారు.

గొడ్డలి పార్టీ అరాచక పాలనలో రాష్ట్రంలో ఎన్నో దారుణాలు జరిగాయని లోకేశ్ గుర్తు చేశారు. ఒక్క మాస్క్ అడిగిన పాపానికి దళిత వైద్యుడిని వేధించి చంపేసిన ఘటనను ప్రజలు మర్చిపోలేదన్నారు. సొంత డ్రైవర్ సుబ్రమణ్యాన్ని చంపేసి, మృతదేహాన్ని డోర్ డెలివరీ చేసిన ఘటనను ప్రస్తావించారు. నాడు టీడీపీ జెండా లేకుండా చేస్తామని వైఎస్సార్‌సీపీ నేతలు ప్రగల్భాలు పలికారన్నారు. కానీ ఇవాళ రాష్ట్ర ప్రజలే తిరగబడి వైఎస్సార్‌సీపీ జెండాను శాశ్వతంగా పీకేశారని ఎద్దేవా చేశారు. జగన్ పార్టీని కేవలం 11 స్థానాలకే పరిమితం చేసి 'టీమ్ 11' గా తిరుగులేని తీర్పు ఇచ్చారని లోకేశ్ పేర్కొన్నారు.

రాయలసీమను 'రాయల్ సీమ'గా మార్చాం : రాయలసీమ ప్రాంతం అంటే స్వర్గీయ నందమూరి తారకరామారావుకి ఎంతో ప్రేమని లోకేశ్ చెప్పారు. నాడు సీమలో కరవు వస్తే ఎన్టీఆర్ జోలె పట్టుకుని తిరిగి నిధులు సేకరించి సీమ ప్రజలను ఆదుకున్నారని గుర్తు చేశారు. మహిళా విద్య కోసం తిరుపతిలో ప్రత్యేకంగా పద్మావతి మహిళా వర్సిటీని ఏర్పాటు చేసింది ఎన్టీఆరేనన్నారు. ఆ తర్వాత చంద్రబాబు రాయలసీమను నిజమైన 'రాయల్ సీమ'గా మార్చారని కొనియాడారు. రాయలసీమ గడ్డపై రత్నాలు పండేలా, పరిశ్రమలు వచ్చేలా చేసిన వ్యక్తి మన సీబీఎన్ అని ప్రశంసించారు. పులివెందులకు కూడా సాగునీరు, తాగునీరు ఇచ్చిన గొప్ప నాయకుడు చంద్రబాబు అని గుర్తు చేశారు. త్వరలోనే లక్ష కోట్ల రూపాయల భారీ పెట్టుబడితో 'మిషన్ రాయలసీమ'ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించబోతున్నారని లోకేశ్ ప్రకటన చేశారు.

దేవుడితో పెట్టుకుంటే ఇదే గతి : శ్రీ వేంకటేశ్వర స్వామి సాక్షిగా ఏపీలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ఈ రెండేళ్ల పాలనలోనే ప్రజలకు అసలైన స్వేచ్ఛ లభించిందని లోకేశ్ ఆనందం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వ రెండేళ్ల పాలనలో ఎక్కడా జేసీబీలతో కూల్చివేతలు లేవన్నారు. రాజకీయ దాడులు, దారుణ హత్యలు, అసభ్యకరమైన బూతులు ఎక్కడా వినిపించడం లేదన్నారు. తిరుమల దేవుడి పవిత్రతను దెబ్బతీయవద్దని, వేంకటేశ్వరస్వామి జోలికి వెళ్లొద్దని నాడు ముఖ్యమంత్రిగా ఉన్న జగన్‌ను తాను హెచ్చరించానని లోకేశ్ గుర్తుచేశారు. సాక్షాత్తూ ఆ దేవుడితోనే పెట్టుకున్నందుకు జగన్ పరిస్థితి ఏంటో ఇవాళ ఆయన ప్రత్యక్షంగా అనుభవిస్తున్నారని మంత్రి లోకేశ్ చురకలు అంటించారు.

## సురేశ కుటుంబానికి సహాయసహకారాలు

అన్ని విధాలా సహాయ సహకారాలు అందించాలని అధికారులకు సీఎం ఈ సందర్భంగా ఆదేశించారు.

అధికారులను ఆదేశించిన సీఎం: అదేవిధంగా చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్ మృతదేహాన్ని స్వదేశానికి తీసుకొచ్చేందుకు భారత రాయబార కార్యాలయం, ఒమన్ అధికారులతో సంప్రదింపులు జరపాలని అధికారులకు చంద్రబాబు సూచించారు. దాంతో ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఏపీ భవన్ ప్రత్యేక పర్యవేక్షణను చేశారు. ఒమన్ ప్రభుత్వం, భారత ప్రభుత్వం, ఎంబసీతో ఏపీ భవన్ నిరంతరం సంప్రదింపులు చేస్తోంది. ఒమన్ తీరంలో ఆయిల్ ట్యాంకర్‌పై క్షిపణి దాడి జరగ్గా సురేశ్ మృతి చెందినట్టు గుర్తించారు.

బాధిత కుటుంబానికి సీఎం భరోసా: చీఫ్ ఇంజినీర్ పట్నాల సురేశ్ ప్రయాణిస్తున్న నౌక ప్రస్తుతం ఒమన్ తీరానికి 30 నాటికల్ మైళ్ల దూరంలో నిలిచిపోయినట్టు సమాచారం. నౌకను ఒడ్డుకు తీసుకురావడానికి ఒమన్ అధికారులు ఇప్పటికే చర్యలను చేపట్టారు. నౌక ఈ అర్ధరాత్రికి పోర్టుకు చేరుకునే అవకాశం ఉంది. అధికారిక గుర్తింపు అనంతరం భారతదేశానికి తరలించనున్నారు. అంతేకాకుండా బాధిత కుటుంబానికి అండగా నిలుస్తామని సీఎం చంద్రబాబు స్పష్టం చేశారు.

విచారం వ్యక్తం చేసిన మంత్రి కొండపల్లి: అమెరికా క్షిపణ దాడిలో విశాఖపట్నంకు చెందిన పట్నాల సురేశ్ మృతిపై ప్రవాసాంధ్రుల సాధికారిత శాఖా మంత్రి కొండపల్లి శ్రీనివాస్ విచారం వ్యక్తం చేశారు. మృతుడి కుటుంబసభ్యులకు తీవ్ర సంతాపం తెలిపారు. అదే విధంగా సురేశ్ భౌతికకాయాన్ని స్వగ్రామానికి రప్పించేందుకు ప్రభుత్వం అత్యవసర చర్యలను తీసుకోవడంతోపాటు, ౹బాధిత కుటుంబానికి అండగా ఉంటామని మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ఈ సందర్భంగా భరోసాను ఇచ్చారు.

ప్రత్యేక చర్చలు జరుపుతున్న ఏపీ భవన్: సురేశ్ కుటుంబానికి సాయం చేయాలని సీఎం చంద్రబాబు ఇప్పటికే సూచించారని మంత్రి గుర్తు చేశారు. భారత్, ఒమన్ ఎంబసీలతో ఏపీ భవన్ ప్రత్యేక చర్చలను జరుపుతూ మానిటరింగ్ చేస్తోందని మంత్రి తెలిపారు. సురేశ్ మృతదేహం విశాఖపట్నం వచ్చే వరకు పర్యవేక్షణ చేయడంతోపాటు ఆ కుటుంబానికి ఏ సాయం కావాలన్నా చేయాలని ఏపీఎన్ఆర్టీ అధికారులకు మంత్రి కొండపల్లి శ్రీనివాస్ సూచించారు.

## తెలంగాణలో రాజకీయాలు చేసే స్వేచ్ఛ పవన్ కల్యాణ్‌కు ఉంది: రేవంత్ రెడ్డి

తెలంగాణలో జనసేన అధినేత, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ రాజకీయ కార్యకలాపాలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టమైన వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో ఎవరైనా రాజకీయాలు చేయడానికి స్వేచ్ఛ ఉందని, పవన్ కల్యాణ్‌కు కూడా అదే వర్తిస్తుందని ఆయన పేర్కొన్నారు. ఇటీవల పవన్ కల్యాణ్ నిర్వహించాలనుకున్న బహిరంగ సభకు అనుమతి నిరాకరించిన అంశంపై స్పందించిన సీఎం... ఆ నిర్ణయం పూర్తిగా శాంతిభద్రతల పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని తీసుకున్నదేనని వివరించారు. ఇందులో రాజకీయ కోణం ఏదీ లేదని స్పష్టం చేశారు.

తెలంగాణ ప్రజాస్వామ్య వ్యవస్థలో ప్రతి రాజకీయ పార్టీకి, ప్రతి నాయకుడికి సమాన అవకాశాలు ఉన్నాయని రేవంత్ రెడ్డి అన్నారు. రాష్ట్రంలో రాజకీయ కార్యక్రమాలు నిర్వహించడంపై ఎలాంటి ఆంక్షలు లేవని, నిబంధనల ప్రకారం ఎవరైనా తమ రాజకీయ కార్యకలాపాలు కొనసాగించవచ్చని తెలిపారు.

ఇదే సమయంలో జాతీయ రాజకీయాలపై కూడా ఆయన స్పందించారు. ముఖ్యంగా మధ్యప్రదేశ్‌లో కాంగ్రెస్ నాయకురాలు మీనాక్షి నటరాజన్ రాజ్యసభ నామినేషన్ తిరస్కరణ అంశాన్ని ప్రస్తావిస్తూ, ఆ ప్రక్రియపై అనుమానాలు వ్యక్తం చేశారు. ఎలాంటి తీవ్రమైన చట్టపరమైన అడ్డంకులు లేని పరిస్థితిలో నామినేషన్ తిరస్కరించడం ప్రశ్నలు లేవనెత్తుతోందన్నారు.

ప్రజాస్వామ్య విలువలను కాపాడాల్సిన బాధ్యత ఎన్నికల వ్యవస్థపై ఉందని, ఎన్నికల ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతిపక్షాల అవకాశాలను పరిమితం చేసేలా వ్యవహరించడం సరైంది కాదని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో నిష్పక్షపాత ధోరణి అత్యంత ముఖ్యమని, ప్రజల విశ్వాసాన్ని నిలబెట్టే విధంగా వ్యవస్థలు పనిచేయాలని రేవంత్ రెడ్డి సూచించారు.

## సినిమా

# మళ్లీ అలాంటి పాత్రలు ఎప్పుడు వస్తాయో.. ఎదురుచూస్తున్నానన్న జాతీయ అవార్డు నటి

మహానటి వంటి పవర్‌ఫుల్ పాత్రల కోసం ఎదురుచూస్తున్నానన్న కీర్తి సురేష్
ఆ సినిమా తన జీవితాన్ని మార్చేసిందని, ప్రపంచ గుర్తింపు తెచ్చిపెట్టిందని వెల్లడి
ఇటీవల కాలంలో ఆ స్థాయి విజయం సాధించలేకపోయానని వ్యాఖ్య



ప్రస్తుతం పలు భాషల్లో వరుస సినిమాలతో బిజీగా ఉన్న జాతీయ అవార్డు నటి 'మహానటి' చిత్రంతో జాతీయ ఉత్తమ నటిగా అవార్డు అందుకున్న కీర్తి సురేష్, తాజాగా తన కెరీర్‌పై ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఆ చిత్రంలో తాను పోషించిన సావిత్రి పాత్ర తరహాలోనే, మళ్లీ అంతటి బలమైన మరియు గుర్తింపు తెచ్చే పాత్ర కోసం ఎదురుచూస్తున్నానని ఆమె వెల్లడించారు. ఇటీవల ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న కీర్తి, తన సినీ ప్రయాణం గురించి పలు ఆసక్తికర విషయాలను పంచుకున్నారు.

"మహానటి నా జీవితాన్నే మార్చేసింది. అంతటి గొప్ప నటి పాత్రను పోషించడానికి మొదట్లో భయపడినప్పటికీ, అది ఒక అరుదైన అవకాశం అని నాకు తెలుసు. ఆ చిత్రం నాకు అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు తెచ్చిపెట్టింది. అయితే, గత కొంతకాలంగా ఆ స్థాయి విజయం దక్కలేదు. ప్రస్తుతం మళ్లీ అలాంటి పవర్‌ఫుల్ పాత్రల కోసమే ఎదురుచూస్తున్నాను" అని కీర్తి సురేష్ వివరించారు. మహానటి విడుదలైన తర్వాత దాదాపు ఆరు నెలల పాటు తనకు ఒక్క సినిమా ఆఫర్ కూడా రాలేదని ఆమె గతంలోనే పేర్కొన్న సంగతి తెలిసిందే. ప్రస్తుతం కీర్తి సురేష్ వరుస ప్రాజెక్టులతో బిజీగా ఉన్నారు. ఆమె నటించిన తాజా తమిళ చిత్రం 'రివాల్వర్ రీటా' విమర్శకుల ప్రశంసలు అందుకుంటోంది. అలాగే, బాలీవుడ్ నటుడు రాజ్‌కుమార్ రావు సరసన 'రఫ్తార్' అనే చిత్రంలో నటిస్తున్నారు; ఇది జూలైలో విడుదల కావాల్సి ఉంది. తెలుగులో విజయ్ దేవరకొండతో 'రౌడీ జనార్ధన', 'రెండు జెళ్ల సీత' చిత్రాలతో పాటు, తమిళంలో 'కన్నివేది', మలయాళంలో 'తోట్టం' వంటి విభిన్న ప్రాజెక్టులతో ఆమె బిజీగా గడుపుతున్నారు. వైవిధ్యమైన పాత్రలను ఎంచుకుంటూనే, మరో 'మహానటి' వంటి ప్రాముఖ్యత ఉన్న పాత్ర కోసం ఆశిస్తున్నానని ఆమె చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సినీ వర్గాల్లో ప్రాధాన్యత సంతరించుకున్నాయి

# డీజీపీకి లేఖ రాసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ.. వారి ఎస్సీ హోదాను పరిశీలించాలని విజ్ఞప్తి

## అట్రాసిటీ కేసు పెట్టే వారి ఎస్సీ హోదాను పరిశీలించాలని రిక్వెస్ట్

## మతం మారిన వారు చట్టాన్ని దుర్వినియోగం చేస్తున్నారని ఆరోపణ

## సుప్రీంకోర్టు తీర్పును అమలు చేయాలని కోరిన రఘురామ

ఉండి ,(కింగ్ )



ఏపీలో ఎవరైనా ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ చట్టం కింద కేసు నమోదు చేస్తే, సదరు ఫిర్యాదుదారుడి ఎస్సీ హోదాను తప్పనిసరిగా పరిశీలించాలని డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు ఏపీ డీజీపీని కోరారు. ఈ మేరకు ఆయన డీజీపీకి ఒక లేఖ రాశారు. రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల ఎస్పీలకు దీనిపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తి చేశారు. అట్రాసిటీ చట్టం దుర్వినియోగం కాకుండా నిరోధించేందుకే ఈ చర్యలు అవసరమని ఆయన తన లేఖలో స్పష్టం చేశారు.

ఇటీవల సుప్రీంకోర్టు వెలువరించిన ఒక తీర్పును రఘురామ తన లేఖలో ప్రస్తావించారు. ఆ తీర్పు ప్రకారం క్రైస్తవ మతంలోకి మారిన వారు ఎస్సీ హోదాను కోల్పోతారని, వారికి అట్రాసిటీ చట్టం కింద ఎలాంటి హక్కులు వర్తించవని ఆయన గుర్తు చేశారు. అందువల్ల అట్రాసిటీ చట్టం కింద ఎవరైనా ఫిర్యాదు చేసినప్పుడు, ఎఫ్ఐఆర్ నమోదుకు ముందు గానీ,

# కూటమి ప్రభుత్వం వెన్ను పోటుకు రెండేళ్లు. మాజీ డిప్యూటీ సీఎం రాజన్న దొర.

## ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చాలి.

## సాలూరు లో వైసీపీ శ్రేణులుతో భారీ ర్యాలీ.

సాలూరు.,(కింగ్ )






చంద్రబాబు కూటమి ప్రభుత్వనికి వెన్ను ఫోటుకు రెండు ఏళ్లు దినోత్సవం సందర్భంగా శుక్రవారం నాడు సాలూరు నియోజకవర్గం. సాలూరు. పాచిపెంట. మక్కువ. మెంటాడ. వైసీపీ శ్రేణులుతో మాజీ సీఎం జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలుతో మాజీ డిప్యూటీ సీఎం..మాజీ మంత్రి పీడిక.రాజన్న దొర ఆధ్వర్యంలో తన ఇంటి వద్ద నుండి సాలూరు మెయిన్ రోడ్డు మీదగా మెంటాడ వీధి వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం రాజన్న దొర మీడియాతో మాట్లాడుతూ నిరుద్యోగ భృతి నెలకు 3000 రూపాయలు వెంటనే ఇవ్వాలని. 18.సంవత్సరాలు నిండిన ప్రతి ఆడబిడ్డ నిధి నెలకు 1500. వెంటనే ఇవ్వాలి. మెగా డీఎస్సీలో నిరుద్యోగులకు జరిగిన మోసాలపై సిబిఐ విచారణ జరిపించాలి. గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ సీఎం జగన్మోహన్ రెడ్డి రైతు భరోసా పథకం ద్వారా రైతులందరికి అందించడం జరిగిందన్నారు. ప్రతి రైతుకు అన్నదాత సుఖీభవ పథకం కింద 20.000.వేలు రూపాయలు ఇవ్వాలి. తల్లికి వందనం పథకం కింద ప్రతి విద్యార్థికి 15000. నిధులు మంజూరు చెయ్యాలి. అని వైసీపీ శ్రేణులతో నినాదాలు చేయడం జరిగింది. గిరిజనులకు జీవో నెంబర్ 3.హామీ ఇచ్చారు.గిరిజనులకు ప్రత్యామ్నాయ జీవో ఇస్తామన్నారు జీవో నెంబర్ 3 హామీ అమలు చేయలేదు. ప్రత్యామ్నాయ జీవో అమలు చేయలేదు. జగన్ ఏటువంటి వారో. చంద్రబాబు ఎటువంటి వారో. రాజన్న దొర ఇటువంటి వారో సంధ్యారాణి ఎటువంటి వారో కాబట్టి గిరిజనులు ఆలోచించాలి. గిరిజన ప్రాంతంలో హైడ్రో ప్రాజెక్ట్ అల్యూమినియం ఫ్యాక్టరీ పెట్టి గిరిజనులకు ఈ ప్రాంతం నుండి తగిలి వేయలని చూస్తున్నారు. దీనిపై త్వరలోనే త్వరలోనే పాచిపెంట మండలంలో భారీ మీటింగ్.పెట్టబోతున్నామన్నారు. ఉద్యోగులకు మేము గెలిసిన వెంటనే బ్రహ్మాండమైన ఐఆర్. పిఆర్సి ఇస్తామన్నారు. 4.డిఏ లు ఇస్తానని చెప్పి రెండేళ్లు అయినా ఇది వెన్నుపోటు కాదా అని ఈ ప్రభుత్వానికి గుర్తు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పాడి రెండు ఏళ్ల కావస్తున్నా ప్రజలుకు ఇచ్చిన హామీలు అన్ని గాలికి వదిలేసి ప్రజలుకు వెన్నుపోటు పొడిచారన్నారు. రైతులకు. మహిళలకు. విద్యార్థులకు బలహీన బడుగు వర్గాల ప్రజలుకు. నిరుద్యోగులకు. ఉద్యోగస్తులకు అందరినీ మోసం చేసిందని అన్నారు.

ఈ వెన్నుపోటు కార్యక్రమంలో నియోజకవర్గం లో ఉన్నా నాలుగు మండలాల వైసీపీ శ్రేణులు. ఎంపీపీలు. మాజీ సర్పంచులు మాజీ ఎంపీపీలు. మాజీ జడ్పిటిసిలు ఎంపీటీసీలు. వైసిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు.

# రెండేళ్ల పాలనకు వ్యతిరేకంగా వైసిపి శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టిన జిల్లా అధ్యక్షులు చిర్ల జగ్గిరెడ్డి

## డీఎస్సీ, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి హామీలు ఏమయ్యాయి

## రైతుకు పెట్టుబడి సాయం, 50 ఏళ్లకే పెన్షన్ హామీలపై నిలదీత

## మద్యం, నిత్యావసర ధరలు, ఇసుక సమస్యలతో ప్రజలపై భారం

రావులపాలెం ,(కింగ్ )





వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై.ఎస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు శ్రీ చిర్ల జగ్గిరెడ్డి గారి ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వ పరిపాలనా వైఫల్యాలను నిరసిస్తూ "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు, కొత్తపేట నియోజకవర్గ పరిశీలకులు పాటి శివకుమార్ పాల్గొన్నారు. ఈరోజు ఉదయం 8:30 గంటలకు రావులపాలెం డిగ్రీ కళాశాల గ్రౌండ్ నుండి రావులపాలెం వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాంపు కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి అనంతరం నిరసన కార్యక్రమం చేపట్టారు. కొత్తపేట నియోజకవర్గానికి చెందిన ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు, చిర్ల అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని నాయకులు విమర్శించారు. మెగా డీఎస్సీ, ఆడబిడ్డ నిధి, నిరుద్యోగ భృతి, రైతుకు పెట్టుబడి సాయం, 50 ఏళ్లకే పెన్షన్ వంటి కీలక హామీలు నేటికీ అమలు కాలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే మద్యం విధానం, గ్యాస్, వంటనూనె, పెట్రోల్, డీజిల్ వంటి నిత్యావసర వస్తువుల ధరల పెరుగుదలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ఇసుక, మట్టి సమస్యలతో నిర్మాణ రంగం సంక్షోభంలో కూరుకుపోయిందని, ప్రజలకు ఇచ్చిన హామీలను విస్మరించిన కూటమి ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎండగట్టడానికే "వెన్నుపోటుకు రెండేళ్లు" కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.

# కూటమి ప్రభుత్వం రెండేండ్ల పాలన లో అద్భుతాలు సృష్టించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్

పంచాయతీ , అటవీ శాఖలకు సరికొత్త నిర్వచనం చెప్పిన ఏకైక మంత్రి

పంచాయతీ రాజ్ శాఖ ను దేశంలో మొదటి స్థానంలో నిలిపిన ఘనత గొప్ప తనం పవన్ కళ్యాణ్ గారిదే

మారుమూల మన్యం ప్రాంతాలలో ప్రజల అవసరాలను తీర్చిన సేవా మూర్తి

తడకు, పాడేరు గిరిజన గ్రామాల్లో విద్యుత్ వెలుగులు నింపారు

సైన్సు అండ్ టెక్నాలజీ పర్యావరణ శాఖలో అద్భుతాలు

పవన్ కళ్యాణ్ కి శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలి

శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్

( పెమ్మా మల్లికార్జున) బ్యూరో చీఫ్,(కింగ్ )





దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు తిరుపతి లో జరుగుతున్న సంక్షేమ సభకు విచ్చేసిన సందర్భంగా వారికి శ్రీ కాళహస్తి నియోజక వర్గం ప్రజల తరపున అఖండ ఘన స్వాగతం పలికారు. తమ అధినేత కు పూల బోకే అందించి స్వామి వారి శేష వస్త్రం కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా తమ అధినేత రెండేండ్ల పాలన లో చేసిన కొన్ని వివరాలు. పంచాయతీ రాజ్ శాఖ కు జాతీయ స్థాయిలో అవార్డుల వెల్లువ కురిపించారు. పవన్ కళ్యాణ్ గారు చేపట్టిన శాఖలో అద్భుతాలు అభివృద్ధికి చేయూతను అందిస్తూ దేశ చరిత్రలోనే అత్యంత నిజాయతీ గల నాయకుడుగా జనసేన పార్టీ అధ్యక్షుడు, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు నిలిచారని వారికి ప్రత్యేక హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ వారికి శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి దివ్య ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని కోరుతున్నట్లు జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు నియోజక వర్గం ఇంచార్జి శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. గ్రామీణ పాలనలో కొత్త ప్రణాళికలను రూపొందిస్తూ, కొత్త ప్రమాణాలను నెలకొల్పుతూ, గ్రామీణ అభివృద్ధి, స్థానిక స్వపరిపాలన, మహిళా సాధికారత ప్రజా కేంద్రీకృత సేవల అందజేతలో విశిష్ట ప్రతిభ కనబరిచి గత రెండు సవత్సరాలలో 19 జాతీయ పంచాయతీ రాజ్ అవార్డులను సాధించిన ఆంధ్ర ప్రదేశ్ పంచాయతీ రాజ్ శాఖ మంత్రి గా శ్రీ పవన్ కళ్యాణ్ గారు ప్రపంచ వ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు పొందారు అని కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. గత ప్రభుత్వంలో 27 వ స్థానంలో ఉన్న పంచాయతీ రాజ్ శాఖ ను దేశంలో మొదటి స్థానంలో నిలిపిన ఏకైక మంత్రిగా పవన్ కళ్యాణ్ చరిత్ర సృష్టించారని అది వారి పాలనా దక్షత కు నిస్వార్థ సేవలకు నిలువెత్తు నిదర్శనం అని కొట్టే సాయి ప్రసాద్ కొనియాడారు. అరకు, పాడేరు గిరిజన గ్రామాల్లో విద్యుత్ వెలుగులు నింపి ఆదరించి వారిని అక్కున చేర్చుకుని అండగా నిలిచారు. కాలిబాట లో రోడ్లు లేక రోగులను గర్భిణీ స్త్రీలు డో లీల ద్వారా ఆరోగ్య కేంద్రాలకు తరించే మారుమూల గ్రామాల్లో రోడ్డు సౌకర్యాలు కల్పించి ఆదుకున్నారు. పంచాయతీ రాజ్ శాఖ లో ఎన్నడూ లేని విధంగా 13, 385 గ్రామాల్లో గ్రామ సభలు నిర్వహించి చరిత్ర సృష్టించిన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు, అలాగే 27వ స్థానంలో ఉన్న పంచాయతీ రాజ్ శాఖ దేశంలో మొదటి స్థానంలో నిలిపిన మహోన్నత మంత్రి గా పవన్ కళ్యాణ్ గారు నిలిచారు. అటవీ శాఖలో ఎర్రచందనం పై ఉక్కుపాదం మోపి అక్రమ రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టారు. అటవీ భూములు అన్యాక్రాంతం కాకుండా చర్యలు చేపట్టి గత వై సీ పీ పాలనలో ఆక్రమించిన అటవీ భూములు ప్రభుత్వానికి స్వాధీన పరిచిన పాలనా దక్షుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అని కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. హాండి క్రాఫ్ట్ స్ చాలా మంది చెక్క పనుల మీద ఆధారపడి ఉన్నారని వారికి ఉడ్ బ్యాంక్ ఏర్పాటు చేయాలని అటవీ శాఖ లో అడుగులు వేయించిన నాయకుడు పవన్ కళ్యాణ్ గారు, సైన్సు అండ్ టెక్నాలజీ పర్యావరణ శాఖలో అద్భుతాలు అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టారు. పవన్ కళ్యాణ్ గారు కార్మికులకు అన్నివర్గాల ప్రజలకు గిరిజనులకు హస్తకళల ఉద్యోగులకు కళాకారులకు అండగా నిలిచారు . రెండేండ్ల పాలన దిగ్విజయంగా పూర్తి చేసిన శుభ సందర్భంగా తిరుపతి సంక్షేమ సభకు విచ్చేసిన మన అధినేత ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలుపు తున్నట్లు కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. పర్యావరణ పరిరక్షణ లో భాగంగా 2.50 కోట్ల సి బాల్స్ తయారు చేసి పచ్చదనాన్ని పరిరక్షణ కోసం కృషి చేసిన ఏకైక మంత్రిగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు నిలిచారు. గోదావరి నది జలాల కలుషితం అయిన సందర్భంగా నీటిని ఒక్క రోజులో పరిశుభ్ర పరిచిన నాయకుడు మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అని కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. ఏనుగులతో రైతులను భయభ్రాంతులకు గురిచేస్తు పంట పొలాలను నాశనం చేస్తున్నాయని అందుకు కుంకి ఏనుగులను తిరుకొచ్చిన నాయకుడు మన పవన్ కళ్యాణ్ గారు అని, హనుమాన్ ప్రాజెక్ట్ ను ఫారెస్ట్ డిపార్ట్మెంట్స్ లో ప్రారంభించిన నాయకుడు మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు అని కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు. కూటమి ప్రభుత్వం రెండేండ్ల పాలన దిగ్విజయంగా పూర్తి అయిన సందర్భంగా జనసేన పార్టీ అధ్యక్షుడు , ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారు చేసిన సేవలు అభివృద్ధి సంక్షేమం తనకు అప్పగించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తించి దేశంలోనే అత్యంత ప్రజాదరణ పొందిన నాయకుడు మన ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ గారికి అభినందనలు వర్షం కురిపిస్తూ ప్రశంసల జల్లులు కురిపిస్తున్నారు. ప్రజల ఆకాంక్షలకు ఆశయాలకు అనుగుణంగా పనిచేసి ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్న పవన్ కళ్యాణ్ గారికి ప్రజల చల్లని దీవెనలు భగవంతుని అనుగ్రహం ఆశీస్సులు ఉన్నాయని అన్నారు. పవన్ కళ్యాణ్ గారికి వారి కుటుంబ సభ్యులకు శ్రీ కాళహస్తీశ్వర స్వామి వారి కృపా కటాక్షములు ఎల్లవేళలా ఉండాలని కోరుతున్నట్లు జనసేన పార్టీ రాష్ట్ర నాయకుడు నియోజక వర్గం ఇంచార్జి శ్రీ కాళహస్తీశ్వర స్వామి ఆలయ పాలక మండలి చైర్మన్ కొట్టే సాయి ప్రసాద్ తెలిపారు

# వడ్డెర కులస్థులకు ఆర్థిక ప్రయోజన కంకర గ్రావెల్ త్రవ్వకాలకు అనుమతి...

అర్హత కలిగిన వడ్డెర సొసైటీ ల ద్వారా గ్రావెల్ కంకర తవ్వకాలకు అనుమతినిస్తాం...

ఇసుక సరఫరా విధానాన్ని పారదర్శకంగా అమలు చేయండి..

నిబంధనలు ఉల్లంగించకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయండి..

జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ.



విజయవాడ,(కింగ్ )

జిల్లా లో వడ్డెర కులస్థులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర సొసైటీల ద్వారా గ్రావెల్ కంకర తవ్వకాలకు అనుమతులు యిచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఇసుక సరఫరా విధానాన్ని పారదర్శంగా అమలు చేయడంతో పాటు నిబంధనలను ఉల్లంగించకుండా కట్టుదిట్టమైన పర్యవేక్షణ చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ సంబంధిత అధికారులను ఆదేశించారు. ఇసుక సరఫరా అమలు వడ్డెర సొసైటీ ద్వారా కంకర గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు వంటి అంశాల పై కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అధ్యక్షతన కలెక్టరేట్‌లోని ఎ.వి.ఎస్. రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లాస్థాయి ఇసుక కమిటీ సమావేశం జరిగింది. సమావేశంలో జిల్లా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ ప్రస్తుతం జిల్లా పరిధిలో తొమ్మిది రీచ్‌ల ద్వారా ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ప్రస్తుతం 4 లక్షల 48 వేల మెట్రిక్ టన్నుల ఇసుక అందుబాటులో వుంచడం జరిగిందని ప్రజల అవసరాల మేరకు ఇసుక పారదర్శకం గా సరఫరా చేయాలన్నారు. జగ్గయ్యపేట సమీపం లో కృష్ణానది లో మేట వేసిన ఇసుక తొలగింపునకు అనుమతి ఇచ్చేలా అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. ఇసుక అక్రమ రవాణా కాకుండా పోలీసు శాఖ సహకారంతో పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని.. అక్రమ రవాణాకు పాల్పొడే వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకోవాలన్నారు. వడ్డెర కులస్తుల ఆర్థికాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టిందన్నారు. జీవో నెం.90 ప్రకారం వడ్డెర సొసైటీలకు 50 శాతం రాయితీతో మెటల్, గ్రావెల్ తవ్వకాలకు అనుమతులు మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం తొమ్మిది వడ్డెర సొసైటీలు ఉన్నాయని, వాటిలో ఇబ్రహీంపట్నం మండలంలో ఆరు, విజయవాడ రూరల్ మండలంలో రెండు సొసైటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రభుత్వ ఉత్తర్వుల ప్రకారం ప్రతి సొసైటీలో కనీసం 25 మంది సభ్యులు తప్పనిసరిగా ఉండాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా 100 హెక్టార్లలో మెటల్, గ్రావెల్ తవ్వకాలకు ప్రభుత్వం అనుమతి ఇవ్వగా, ఎన్టీఆర్ జిల్లాకు 11 హెక్టార్లలో తవ్వకాలకు అవకాశం కల్పించినట్లు తెలిపారు. పరిటాల, జి.కొండూరు మండలాల పరిధిలోని లోయ ప్రాంతాల్లో క్రషర్ యూనిట్లు నిర్వహించుకునేందుకు కూడా అనుమతులు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అర్హత కలిగిన వడ్డెర సొసైటీలు మెటల్, గ్రావెల్ తవ్వకాలకు దరఖాస్తు చేసుకోవాలని, దరఖాస్తులను పరిశీలించి నిబంధనల మేరకు అనుమతులు జారీ చేస్తామని కలెక్టర్ తెలిపారు.

సమావేశంలో మైన్స్ డీడీ శ్రీనివాస్ కుమార్, ఏడీ కె. వీరస్వామి, డిపివో లావణ్య కుమారి, డిటిసి ఆర్ టి ఓ డి.వి.రమణ కెసి డివిజన్ ఇఇ రవి కిరణ్, నందిగామ ఆర్‌డివో అనిల్ కుమార్ సమన్వయ శాఖల అధికారులు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# బాల్యం పుస్తకాలను పట్టాలి పనిముట్లను కాదు...

బాల కార్మిక వ్యవస్థకు ముగింపు పలికితేనే భవిష్యత్తుకు బంగారు బాట..

బాల కార్మిక వ్యవస్థను అరికట్టడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత..

పిల్లల ప్రతిభతోనే దేశ అభివృద్ధి సాధ్యం..

బాల్యాన్ని కాపాడద్దాం బాల కార్మిక వ్యవస్థను నిర్మూలిద్దాం...

పిల్లలను పనిలో కాదు, పాఠశాలలో చూడాలని సంకల్పిద్దాం..

జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ.




విజయవాడ ,(కింగ్ )

బాల్యం అనేది ప్రతి చిన్నారి జీవితంలో అత్యంత విలువైన దశ అని బాల్యంలో విద్య ఆనందం ఆటపాటలతో గడపాల్సిన చిన్నారులు బాల కార్మిక వ్యవస్థ కారణంగా వారి హక్కులను కోల్పోతున్నారని పుస్తకాలను పట్టాల్సిన సమయంలో పనిముట్లను పట్టుకుని పనిచేయడం ద్వారా భవిష్యత్ చిన్నభిన్నం అవుతుందని బాలకార్మిక వ్యవస్థను నిర్మూలించడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యతగా గుర్తించి ప్రతి చిన్నారి బడిలో చేర్పించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ అన్నారు.

ప్రపంచ బాల కార్మిక వ్యతిరేక దినోత్సవం సందర్భంగా కార్మిక శాఖ, మహిళ శిశు సంక్షేమ శాఖ, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్, వాసవ్య మహిళామండలి సంయుక్త ఆధ్వర్యంలో శుక్రవారం భవానిపురంలోని పున్నమిఘాట్ వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బాల కార్మిక వ్యవస్థ నిర్మూలన అవగాహన పోస్టర్లను జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ విడుదల చేసి అనంతరం ర్యాలీని ప్రారంభించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బాల్యంలో చిన్నారులు పుస్తకాలను పట్టాలి కాని పనిముట్లను కాదనే విషయాన్ని ప్రతి కుటుంబం గుర్తుంచుకోవాలన్నారు. చిన్న వయస్సులోనే పనుల్లో నిమగ్నమై తమ బాల్యాన్ని కోల్పోవడం అత్యంత బాధాకరమని పేర్కొన్నారు. చిన్నారులు పనుల్లో కాకుండా పాఠశాలల్లో ఉండి విద్యాభ్యాసం చేయాలని, ఆరోగ్యంగా ఎదగాలని, యోగా వంటి ఆరోగ్యకరమైన అలవాట్లు అలవరచుకునేలా తల్లిదండ్రులు కృషి చేయాలన్నారు. చదువు ద్వారా పిల్లలలో ఉన్న ప్రతిభను వెలికితీయగలిగితేనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. బాల కార్మిక వ్యవస్థకు ముగింపు పలికితేనే భవిష్యత్తుకు బంగారు బాట ఏర్పడుతుందన్నారు. బాల కార్మిక వ్యవస్థను అరికట్టడం ప్రతి పౌరుడి సామాజిక బాధ్యత గుర్తించాలన్నారు. బాల్యాన్ని కాపాడుతూ, ప్రతి చిన్నారికి విద్య హక్కును అందించగలిగిదే ఉత్తమ సామాజానికి బాటలు వేసిన వారమవుతామన్నారు. పిల్లలను పనిలో కాకుండా పాఠశాలలో చూడాలని సంకల్పంతో ముందుకు సాగాలని బాల్యాన్ని కాపాడి బాల కార్మిక వ్యవస్థను పూర్తిగా నిర్మూలించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమాజంలో ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించి, పాఠశాలకు వెళ్లకుండా పనులు చేస్తున్న చిన్నారులను గుర్తించి సమీపంలోని పాఠశాలల్లో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ప్రతి బాలుడు, బాలిక విద్యను అభ్యసిస్తూ ఆరోగ్యంగా ఎదిగితేనే ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం సాధ్యమవుతుందని తెలిపారు.భవిష్యత్ తరాలను సుస్థిరంగా తీర్చిదిద్దాలంటే పిల్లల హక్కులను పరిరక్షించడం అత్యంత అవసరమని పేర్కొన్నారు. ప్రతి చిన్నారి తన బాల్యాన్ని ఆనందంగా గడిపేలా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంతో పాటు సమాజంపైనా ఉందన్నారు. బాల కార్మికులను గుర్తించినట్లయితే వెంటనే సంబంధిత శాఖల అధికారులకు సమాచారం అందించి చిన్నారులను విద్యా మార్గంలో నడిపించేందుకు సహకరించి జిల్లాను బాల కార్మిక రహిత జిల్లాగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కలెక్టర్ కోరారు. జిల్లాలో బాలల హక్కుల పరిరక్షణ, బాల కార్మిక వ్యవస్థ నిర్మూలనకు జిల్లా యంత్రాంగం కట్టుబడి ఉందని, ప్రతి చిన్నారి సురక్షితమైన, విద్యావంతమైన భవిష్యత్తు కోసం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీశ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మిక శాఖ డిప్యూడి కమిషనర్ జి. ధనలక్ష్మీ, ఐసిడిఎస్ పిడి రుక్సానా సుల్తానా బేగం, ఫోరం ఫర్ చైల్డ్ జిల్లా కో-ఆర్డినేటర్ ఆరవ రమేష్, నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ చంద్రశేఖర్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు ఇఇ శ్రీనివాసరావు, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ ఎం మధు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక పీజీఆర్ఎస్ వేదికగా నిలిచింది

## కలెక్టర్ కీర్తి చేకూరి- ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర రావు

కొవ్వూరు ,(కింగ్ )




రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక ప్రజా ఫిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పీజీఆర్ఎస్) కార్యక్రమాన్ని జిల్లాలో తొలిసారిగా కొవ్వూరు నియోజకవర్గంలో విజయవంతంగా నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరి, ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వర స్వామి తెలిపారు. ప్రజలకు ప్రభుత్వ సేవలను మరింత చేరువ చేయడంతో పాటు, స్థానిక స్థాయిలోనే సమస్యలను గుర్తించి పరిష్కరించేందుకు ఈ కార్యక్రమం దోహదపడిందన్నారు. శుక్రవారం కొవ్వూరు ఆర్డీవో కార్యాలయంలో నాలుగో మరియు చివరి విడత ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కొవ్వూరు శాసనసభ్యులు ముప్పిడి వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ వై. మేఘా స్వరూప్, ఆర్డీవో కె. ఆనందరావు, వివిధ జిల్లా శాఖల అధికారులు, కొవ్వూరు, చాగల్లు, తాళ్లపూడి మండలాల అధికారులు పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ కీర్తి చేకూరి మాట్లాడుతూ నాలుగు వారాల పాటు నిర్వహించిన ప్రత్యేక పీజీఆర్ఎస్‌లో మొత్తం 217 అర్జీలు స్వీకరించామని తెలిపారు. ప్రజల సమస్యలను శాఖల వారీగా వర్గీకరించి వేగవంతంగా పరిష్కరించేందుకు చర్యలు చేపట్టామని చెప్పారు. అందిన అర్జీలలో 35 అర్జీలను ప్రజల సంతృప్తి స్థాయిని అనుసరించి పూర్తిస్థాయిలో పరిష్కరించగా, మిగిలిన అర్జీలను పరిశీలన నిమిత్తం సంబంధిత శాఖల అధికారులకు సిఫార్సు చేసినట్లు పేర్కొన్నారు. ప్రతి అర్జీపై బాధ్యతాయుతంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు.

కొవ్వూరు ఎమ్మెల్యే ముప్పిడి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందన్నారు. ప్రజలు కార్యాలయాల చుట్టూ తిరగకుండా వారి ప్రాంతాల్లోనే సమస్యలను స్వీకరించి పరిష్కరించేందుకు ప్రత్యేక పీజీఆర్ఎస్ కార్యక్రమం ఉపయోగపడిందన్నారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి అర్జీకి సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని, సమస్యల పరిష్కారంలో అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు.

# ఒమన్ దాడిలో మృతి చెందిన పట్నాల సురేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన బిజెపి విశాఖ జిల్లా అధ్యక్షులు ఎం.ఎం.ఎన్. పరశురామరాజు

ఎవిశాఖపట్నం,(కింగ్ )

పశ్చిమ నియోజకవర్గం పరిధిలోని శ్రీహరిపురం, శ్రీనివాసనగర్‌కు చెందిన విశాఖవాసి, మెరైన్ చీఫ్ ఇంజనీర్ పట్నాల సురేష్ ఇటీవల ఒమన్ దేశంలో జరిగిన దాడి ఘటనలో మృతి చెందడం పట్ల భారతీయ జనతా పార్టీ తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది.







ఈ క్రమంలో, మృతుడి కుటుంబ సభ్యులను బిజెపి విశాఖపట్నం జిల్లా అధ్యక్షులు ఎం.ఎం.ఎన్ పరశు రామరాజు స్వయంగా వెళ్లి పరామర్శించారు.ఎఈ సందర్భంగా ఆయన మృతుడి కుటుంబ సభ్యులతో మాట్లాడి, ఘటనకు సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు. తీవ్ర విషాదంలో ఉన్న ఆ కుటుంబాన్ని ఓదార్చి, వారికి మనోధైర్యాన్ని కల్పించారు.

ఎఅనంతరం ఎం.ఎం.ఎన్. పరశురామరాజు మాట్లాడుతూ సురేష్ పార్థివ దేహాన్ని వీలైనంత త్వరగా స్వదేశానికి తీసుకురావడానికి కేంద్ర ప్రభుత్వం ఇప్పటికే ముమ్మరంగా కృషి చేస్తోందని తెలిపారు. ఇలాంటి కష్టకాలంలో బాధిత కుటుంబానికి భారతీయ జనతా పార్టీ అన్ని విధాలా అండగా నిలబడుతుందని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందించడంలో ముందుంటుందని ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మాజీ జిల్లా ప్రధాన కార్యదర్శి పొలిమేర శ్రీనివాస రావు, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు కొక్కిలిగడ్డ విజయబాబు, బీజేపీ ౹ాజ మోర్చా జిల్లా అధ్యక్షులు ములకలపల్లి ప్రకాష్, కరకవలస సంతోష్ కుమార్ తదితరులు పరామర్శించారు.

# సైబర్ నేరాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించిన కొయ్యూరు పోలిసులు

కొయ్యూరు ,(కింగ్ )

అల్లూరి సీతారామరాజు జిల్లా కొయ్యూరు మండలం లో డౌనూరు సంతను సందర్శించి ప్రజలకు మహిళలపై నేరాల నివారణ, సైబర్ నేరాల పట్ల అవగాహన, రోడ్డు భద్రత నియమాల పాటింపు మరియు గంజాయి వంటి మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే దుష్పరిణామాలపై కొయ్యూరు పోలీసులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా మహిళల భద్రతకు సంబంధించిన చట్టాలు, సైబర్ మోసాల నుండి రక్షణ పొందే మార్గాలు, ట్రాఫిక్ నియమాల ప్రాముఖ్యత మరియు గంజాయి వినియోగం వల్ల వ్యక్తిగత, కుటుంబ మరియు సామాజిక జీవితాలపై కలిగే ప్రతికూల ప్రభావాల గురించి ప్రజలకు వివరించారు.





అనంతరం ప్రజల్లో మరింత చైతన్యం కల్పించేందుకు అవగాహన ర్యాలీ నిర్వహించి, నేర రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు ఈ కార్యక్రమంలో కొయ్యూరు సబ్ ఇన్స్పెక్టర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రజలకు పాలనను మరింత దగ్గర చేయడమే ప్రజా దర్బార్ లక్ష్యం...

## వాడపాలెంలో జరిగిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ఎమ్మెల్యే బండారు సత్యానందరావు..

కొత్తపేట,(కింగ్ )

అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో పని చేస్తేనే ప్రజల సమస్యలకు సమగ్ర పరిష్కారం లభిస్తుందని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పేర్కొన్నారు. శుక్రవారం వాడపాలెం ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బండారు ప్రజాదర్బార్ కార్యక్రమం నిర్వహించారు. ప్రజల నుంచి ఈ కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే బండారు స్వయంగా ప్రజలతో మమేకమై వారి వద్ద నుంచి వినతులు, అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వం ప్రజలకు మరింత దగ్గరగా ఉంటూ, వారి అవసరాలు, సమస్యలు తెలుసుకోవాలని, వెంటనే చర్యలు తీసుకోవాలనే సంకల్పాన్ని ప్రజా దర్బార్ కార్యక్రమం ప్రతిబింబిస్తుందన్నారు. కార్యక్రమంలో భాగంగా మొత్తం 24 వినతులు వచ్చాయి.







# కూటమిలో ప్రజలకు రెండేళ్ల గునపం పోటు.

## చంద్రబాబు వేషధారణలో ఆంధ్రప్రదేశ్ ఆకృతిపై గుణపంపోటు వేస్తూ వినూత్న నిరసన దక్షిణంలో హోరెత్తించిన "రెండేళ్ల వెన్నుపోటు" భారీ బైక్ ర్యాలీ చంద్రబాబుకి ఇక కాలం చెల్లింది

విశాఖపట్నం,(కింగ్ )

కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన రెండేళ్ల రాక్షస పాలనలో చంద్రబాబు అన్ని వర్గాల ప్రజల గుండెల్లో గునపం దింపాడని మాజీ ఎమ్మెల్యే దక్షిణ నియోజకవర్గ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. రెండేళ్ల వెన్నుపోటు కార్యక్రమంలో భాగంగా వైఎస్ఆర్సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన పిలుపుమేరకు వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం జగదాంబ జంక్షన్ నుండి టౌన్ కొత్తరోడు మీదుగా పాత పోస్ట్ ఆఫీస్ వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ముందుగా జగదాంబ జంక్షన్ వద్ద వినూత్న నిరసన చేశారు. చంద్రబాబు వేషధారణలో ఆంధ్రప్రదేశ్ ఆకృతిపై గునపం పోటు వేస్తూ చేసిన సన్నివేశం పోలీసులు, వాసుపల్లి మధ్య వాగ్వాదం జరిగింది. అనంతరం దక్షిణ వైసీపీ శ్రేణుల భారీ జన సమీకరణతో కూటమి ప్రభుత్వంపై చేసిన వ్యతిరేక నినాదాలతో ఆ ప్రాంతమంతా దద్దరిల్లింది. పోలీసులు నిలువరించినప్పటికీ శాంతియుతంగా న్యాయబద్ధంగా చేస్తున్న నిరసనను అడ్డుకోలేరంటూ వాసుపల్లి గణేష్ కుమార్ బైక్ ర్యాలీని ముందుకు విజయవంతంగా సాగించారు. జగదాంబ జంక్షన్ నుండి చౌత్రి , పూర్ణ మార్కెట్, టౌన్ కొత్త రోడ్ పాత పోస్ట్ ఆఫీస్ యూటర్న్ చేసుకొని పూర్ణ మార్కెట్ దుర్గాలమ్మ ఆలయం వద్దకు చేరుకుని విజయవంతంగా బైక్ ర్యాలీని ముగించారు. సామాన్యుడి వలె చిన్న బడ్డీలో టీ తాగుతూ విజయోత్సవ ర్యాలీ వలే సాగిన కార్యక్రమం పై దక్షిణ శ్రేణులతో ముచ్చటించారు.ఈ ర్యాలీ లో ప్రజలు జగన్మోహన్ రెడ్డి పై కురిపిస్తున్న ప్రేమ ప్రభంజనం కనబరిచారని ఆనంధం వ్యక్తం చేస్తూ మీడియాతో మాట్లాడారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన మొదటి సంతకం మెగా డీఎస్సీ 2025 తోనే తన దగా, మోసాన్ని ప్రారంభించారని ఆరోపించారు. చంద్రబాబుకు ఇక కాలం చెల్లిందని అన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మేనిఫెస్టోను బుట్ట దాఖలు చేశారని, హామీల బాండ్లు, సూపర్ సిక్స్ వంటి హామీలు అమలు చేయడంలో అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని మండిపడ్డారు. 18 ఏళ్ల నిండిన మహిళలకు 1500 అని, నిరుద్యోగ యువతకు 3000 ఇస్తానని, 50 ఏళ్లకే పెన్షన్ ఇస్తానని చెప్పి ఉన్న పింఛన్లు తొలగించి రాక్షస ఆనందం పొందుతున్నారని చంద్రబాబుపై నిప్పులు చెరిగారు. కొడుకు లోకేష్ కు తప్ప ఒక్క ఉద్యోగం ఇచ్చే దాఖలాలు లేవన్నారు. ఆరోగ్యశ్రీలో మూడు వేల కోట్ల రూపాయలకి 1500 కోట్లు దోచుకుంటున్నారని వాసుపల్లి ఆరోపించారు.



ఇప్పటికైనా చంద్రబాబు దగాకోరు పాలన.. ప్రధాని మోడీ అమిత్ షాలు కళ్ళు తెరిచి చూడాలన్నారు. మత్స్యకార భరోసా మొదటి సంవత్సరం ఇవ్వలేదని, ఇచ్చిన రెండో ఏడాదిలో సగానికి పైగా తమ గంగపుత్రులకు ఇవ్వాల్సిన భరోసాను కూడా మింగేసారన్నారు. కడుపు నిండిన వాడికే యోగాంధ్రాలని, కడుపు మండిన పేదవాడికి పథకాలే పండగ లాంటివన్నారు. అలాంటి క్రిస్మస్ దీపావళి, సంక్రాంతి, రంజాన్ పండుగ ఇంటి వద్దకే వాలంటరీ వ్యవస్థ ద్వారా తీసుకువచ్చిన పథకాలతో పేదవాడి కళ్ళల్లో పండుగ కనిపించేవన్నారు. అలాంటి వ్యవస్థను రూపుమాపి, వాలంటరీరులను రోడ్డున పడేశారన్నారు. జగన్మోహన్ రెడ్డి సుపరిపాలనలో అన్ని వర్గాలు ఆనందంగా ఉండేవారన్నారు. చమటోడ్చి పండించిన రైతన్నలకు కూడా గిట్టుబాటు ధర ఇవ్వకపోవడం సిగ్గుచేటు అన్నారు. లిలక్షమంది డీఎస్సీ అభ్యర్థుల నమ్మకాన్ని ఒమ్ము చేస్తూ చంద్రబాబు చేసిన స్కాము, లిక్కరు స్కాముల పై, డీఎస్సీ సోకాల్డ్ నోటీసులు, ఆరోగ్యశ్రీలో సగానికి పైగా నొక్కేసిన కోట్లాది రూపాయల పై సిబిఐ విచారణ జరగడం ఖాయమన్నారు. మళ్లీ వచ్చేది జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వమేనని వాసుపల్లి గణేష్ కుమార్ స్పష్టం చేశారు. రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ సెల్ చైర్మన్ బొల్లవరపు జాన్ వెస్లీ మాట్లాడుతూ ఆకాశం తెగిపడేలా సముద్రం ఒప్పొంగేలా వాసుపల్లి గణేష్ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ భారీ ర్యాలీ ప్రజల్లో నూతన ఉత్సాహాన్ని, కూటమి నేతల్లో గుబులను పుట్టించాయన్నారు. ఇదే మాదిరిగా మూడేళ్లలో ప్రజలకు అండగా ఉంటూ దక్షిణంలో ఒక్కొక్కరు ఒక్కొక్క వాసుపల్లి గణేష్ కుమార్ గా పోరాటం చేస్తూ తెలుగుదేశం పార్టీని మట్టికరిపించి 2029 ఎన్నికల్లో మళ్లీ వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి తీసుకువస్తామని ఈ సందర్భంగా జాన్ వెస్లీ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉత్తరాంధ్ర ఎస్సీ సెల్ ప్రెసిడెంట్,మాజీ కార్పొరేటర్ చెన్నా జానకిరామ్, మాజీ కార్పొరేటర్లు కోడిగుడ్ల పూర్ణిమ శ్రీధర్, తోట పద్మావతి, బిపిన్ జైన్ , వార్డు అధ్యక్షులు నీలపు సర్వేశ్వరరెడ్డి, పీతల వాసు, దస్మాంతుల మాణిక్యాల రావు, దొడ్డి బాపు ఆనంద్,డపిన్నింట్ల రాజారెడ్డి, ముత్తబత్తుల రమేష్, మహమ్మద్ షకిల్, గురజారపు రవి, ముజీబ్ ఖాన్, కోడిగుడ్ల శ్రీధర్, బీసెట్టి ప్రసాద్ , మాజీ కార్పొరేటర్ పచ్చిపల్లి రాము, స్టేట్ ఆర్గనైజేషన్ సెక్రెటరీ లింగం శ్రీను,జిల్లా జనరల్ సెక్రటరీ గనగళ్ల రామరాజు,జిల్లా వైస్ ప్రెసిడెంట్ రేయ్ డేవిడ్ రాజు,జిల్లా సెక్రటరీ అభిరెడ్డి అది విష్ణు,బొడ్డు ఆనంద్,స్టేట్ బీసీ సెల్ సెక్రటరీ లండ రమణ, స్టేట్ నాయాకులు దశమంతులు చిన్ని,కనకల ఈశ్వరరావు,పరవాడ ఈశ్వర్, జిల్లా అనుబంధ సంఘాలు ప్రెసిడెంట్లు సనపల రవీంద్ర, వడ్డది దిలీప్, సకల బత్తుల ప్రసాద్, మహమ్మద్ షరీఫ్, జిల్లా అనుబంధ సంఘాల ఉపాధ్యక్షులు కోన శంకర్,గుంటు ఆనంద్,గరికిన వెంకటేష్,సౌత్ అనుబంధ సంఘాల ప్రెసిడెంట్లు రాజ్ పాత్రుడు,సువర్త రాజు, తాడి రవితేజ గరికిన చంద్ర శేఖర్,సూర్య నాయుడు, దైవ కుమార్,చింతపల్లి లీలా కృష్ణ,ఆకుల శ్యామ్,పిల్లా అప్పారావు జిల్లా అనుబంధ సంఘాలు, వార్డ్ అనుబంధ సంఘాల అధ్యక్షులు, దక్షిణ వైసిపి సీనియర్ నేతలు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ప్రభుత్వ విప్ గణబాబు ని మర్యాదపూర్వకంగా కలిసిన విమ్స్ నూతన డైరెక్టర్ డా. మన్మథరావు



విశాఖపట్నం,(కింగ్ )

విశాఖ ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్) నూతన డైరెక్టర్ గా ఇటీవల నియమితులైన డాక్టర్ వి. మన్మధరావు ప్రభుత్వ విప్, విశాఖ పశ్చిమ శాసనసభ్యులు పి.జి.వి.ఆర్. నాయుడు గణబాబు ని వారి కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మన్మధరావు కి ప్రభుత్వ విప్ గణబాబు పుష్పగుచ్ఛం అందించి, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం విమ్స్ ఆసుపత్రిలో రోగులకు అందుతున్న వైద్య సేవలు, ఆసుపత్రి అభివృద్ధి, మౌలిక వసతుల కల్పనపై వారు కాసేపు చర్చించారు. ఉత్తరాంధ్ర ప్రజలకు విమ్స్ ద్వారా మరింత మెరుగైన, కార్పొరేట్ స్థాయి వైద్య సేవలు అందేలా చొరవ చూపాలని, ఆసుపత్రి ప్రగతికి తమ వంతు పూర్తి సహకారం ఉంటుందని ఈ సందర్భంగా గణబాబు పేర్కొన్నారు.



ప్రభుత్వ నమ్మకాన్ని వమ్ము చేయకుండా విమ్స్ ఆసుపత్రిని మరింత ఉన్నత స్థానంలో నిలిపేందుకు శాయశక్తులా కృషి చేస్తానని డైరెక్టర్ డాక్టర్ మన్మధరావు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఎబోలా అలర్ట్... భయం వద్దు, జాగ్రత్తలు ముద్దు ... స్వీయ నియంత్రణనే రక్ష.

విశాఖపట్నం.,(కింగ్ )

కాంగో, ఉగాండా వంటి ఆఫ్రికా దేశాల్లో వణికిస్తున్న ఎబోలా ప్రపంచవ్యాప్తంగా కలవరపెడుతోంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం కూడా కీలక అడ్వైజరీ జారీ చేసింది. ఎబోలా ప్రభావిత దేశాల్లో ప్రయాణించినా... లేదా ఆ దేశాల మీదుగా వచ్చినా.. స్వీయ నియంత్రణలోకి వెళ్లాలని సూచించింది. భారత్ లో ఇప్పటివరకు ఎబోలో కేసులు ఏవీ నిర్ధారణ కానప్పటికీ జాగ్రత్తలు తీసుకోవాల్సిన ఆవశ్యకత కనిపిస్తోంది. మనకు రాదులే అనే నిర్లక్ష్యం వీడి జాగ్రత్తలు తీసుకోవటం కీలకమని ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అయితే పుకార్లు నమ్మకుండా.. ప్రభుత్వ సూచనలు పాటించడం అవసరమని చెబుతున్నారు. భయాన్ని వీడి..జాగ్రత్తలు పాటించడం ద్వారా ఎబోలా ముప్పు నుంచి తప్పించుకోవచ్చని భరోసా ఇస్తున్నారు. అనుమానం వస్తే వెంటనే ఆసుపత్రికి వెళ్ళటం మంచిదని సూచిస్తున్నారు. ఇటీవల సుడాన్ నుండి హైదరాబాద్ కు వచ్చిన ఇద్దరికి లక్షణాలు కనిపించడంతో గాంధీ ఆసుపత్రికి తరలించారు. దీంతో తెలుగు రాష్ట్రాల్లో కూడా ఎబోలా పట్ల అలర్ట్ అయ్యారు. ఎబోలా లక్షణాలు పసిగట్టడం, దాదాపు 21 రోజులు స్వీయ నియంత్రణలోకి వెళ్ళటం మంచిదని చెబుతున్నారు. కల్లోలం సృష్టించిన కరోనా వైరస్ ను ఎదుర్కోవడం ద్వారా ఎన్నో అనుభవాలను, సంసిద్ధతను మన దేశం తెలుసుకుంది. ఎబోలా పట్ల భయపడకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవడమే ముఖ్యం. పరిశుభ్రత చర్యలు పాటించడం, రోజుకి నాలుగు సార్లు శుభ్రంగా చేతులు కడుక్కోవడం వంటి జాగ్రత్తలు పాటించాలి. మాంసాహారులు బాగా ఉడికించి తినడం శ్రేయస్కరం. ఈ నేపథ్యంలో ఎబోలా పట్ల అవగాహనకు, లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్ ను సంప్రదించాలి. ఎబోలా ''బుండిబుగ్యో'' వైరస్ కోసం వైద్య సేవలు అందించేందుకు అవసరమైతే ప్రతి జిల్లాలో ఎబోలా అత్యవసర వార్డును కూడా ఏర్పాటు చేస్తే మంచిదేనని వైద్య నిపుణులు చెబుతున్నారు. ఈ నేపథ్యంలో భయం వద్దు - జాగ్రత్తలే ముద్దు అనే భావనతో ముందుకు సాగాలి.

....ఎబోలా ను ఎదుర్కోవడం ఎలా?

ఎబోలా వ్యాధి అనేది మానవులలో వచ్చే ఒక తీవ్రమైన, ప్రాణాంతకమైన అనారోగ్యం.

మూడు వేర్వేరు వైరస్‌లు పెద్ద ఎత్తున ఎబోలా వ్యాధి వ్యాప్తికి కారణమవుతున్నాయి. ఇవి ఎబోలా వైరస్, సుడాన్ వైరస్, బుండిబుగ్యో వైరస్.

ఎబోలా వ్యాధిలో సగటు మరణాల రేటు సుమారు 50శాతంగా ఉంది. గత వ్యాప్తిలలో మరణాల రేట్లు 25 ▪ 90శాతం మధ్య మారుతూ వచ్చాయి.

ఆమోదించబడిన టీకాలు, చికిత్సలు కేవలం ఒక వైరస్ (ఎబోలా వైరస్)కు మాత్రమే అందుబాటులో ఉన్నాయి. మిగిలిన బుండిబుగ్యో వైరస్ తదితర వాటికి మందులు అభివృద్ధి దశలో ఉన్నాయి.

వ్యాప్తి నియంత్రణ ఎలా? వ్యాప్తి నియంత్రణ అనేది రోగులకు అందించే సహాయక సంరక్షణ, సంక్రమణ నివారణ, నియంత్రణ, వ్యాధి పట్ల నిఘా, కాంటాక్ట్ ట్రేసింగ్, ప్రయోగశాల సేవలు, సురక్షితమైన, గౌరవప్రదమైన అంత్యక్రియలు, అవసరమైతే టీకాలు వేయడం, వంటి అనేక చర్యలపై ఆధారపడి ఉంటుంది.

ఎబోలా వ్యాధి అనేది ఫిలోవిరిడే కుటుంబంలోని ఆర్థోఎబోలావైరస్ జాతికి చెందిన వైరస్‌ల వల్ల వస్తుంది. ఇప్పటివరకు ఆరు రకాల ఆర్థోఎబోలావైరస్‌ను గుర్తించారు. వీటిలో మూడు పెద్ద వ్యాప్తికి కారణమవుతాయని తెలిసింది.

ఎబోలా వైరస్ వ్యాధి (ఈవిడి )కి కారణమయ్యే ఎబోలా వైరస్ (ఈ బిఓవి ),

సుడాన్ వైరస్ వ్యాధి (ఎస్ వి డి )కి కారణమయ్యే సుడాన్ వైరస్ (ఎస్ యుడి వి ),

బుండిబుగ్యో వైరస్ (బీడీబీవీ ) కారణమవుతుంది బుండి బుగ్యో వైరస్ వ్యాధి (బీవీడీ )కి.

ఎబోలా వ్యాధి మొదటిసారిగా 1976లో రెండు ఏకకాల వ్యాప్తిలలో సంభవించింది. ప్రస్తుత దక్షిణ సూడాన్‌లోని నజారాలో సూడాన్ వైరస్ వ్యాధి కాగా, రెండవ వ్యాప్తి ప్రస్తుత డెమోక్రటిక్ రిపబ్లిక్ ఆఫ్ కాంగోలోని యంబుకులో బుండిబుగ్యో వైరస్ జరిగింది. ఈ రెండవ వ్యాప్తి ఎబోలా నదికి సమీపంలో ఉన్న ఒక గ్రామంలో సంభవించింది, ఆ నది పేరు మీదుగానే ఈ వ్యాధికి ఆ పేరు వచ్చింది.ఎబోలా కొన్ని వైరస్ లకు టీకాలు, చికిత్సలు ఉన్నప్పటికీ, ఎస్ వి డి లేదా బీవీడీ నేటి బుండిబుగ్యో వైరస్ వంటి ఎబోలా వ్యాధులకు ఆమోదించబడిన టీకా లేదా చికిత్స ఏదీ లేదు. ప్రతిపాదిత మందుల ఉత్పత్తులు అభివృద్ధి దశలో ఉన్నాయి.

ఒకరి నుండి ఒకరికి వ్యాధి ప్రబలడం

టెరోపోడిడే కుటుంబానికి చెందిన పండ్ల గబ్బిలాలు ఆర్థోఎబోలావైరస్‌కు సహజ ఆతిథేయ జీవులని భావిస్తున్నారు . అనారోగ్యంతో లేదా చనిపోయి ఉన్న లేదా వర్షారణ్యాలలో కనిపించే పండ్ల గబ్బిలాలు, చింపాంజీలు, గొరిల్లాలు, కోతులు, అడవి జింకలు లేదా ముళ్ళపందులు వంటి సోకిన జంతువుల రక్తం, స్రావాలు, అవయవాలు లేదా ఇతర శరీర ద్రవాలతో ప్రజలు దగ్గర గా ఉన్నప్పుడు ఈ వైరస్ మానవ జనాభాలోకి ప్రవేశించగలదు. అడవిలో ఉండే పెద్ద గబ్బిలాలు ఎబోలా వైరస్ కు మూలం. అవి కొరికిన పండ్లు తిన్నా.. గబ్బిలాలను వేటాడి మాంసాహారంగా తిన్నా ఎబోలా వస్తుంది. ఆఫ్రికాలో ఇలానే మొదలైంది. గాయపడిన చర్మం లేదా శ్లేష్మ పొరల ద్వారా ప్రత్యక్ష సంపర్కం వల్ల ఒక వ్యక్తి నుండి మరొక వ్యక్తికి ఈ వైరస్ సోకవచ్చు అని వైద్య నిపుణులు చెపుతున్నారు. బుండిబుగ్యో వైరస్ అయితే రక్తంలో వైరస్ ఉన్నంత కాలం వారు ఇతరులకు వ్యాధిని అంటించగలరు.ఎబోలా వ్యాధిగ్రస్తులకు చికిత్స అందిస్తున్నప్పుడు ఆరోగ్య, సంరక్షణ సిబ్బంది తరచుగా ఈ వ్యాధి బారిన పడుతున్నారు. అంటువ్యాధి నివారణ జాగ్రత్తలను కఠినంగా పాటించనప్పుడు, రోగులతో సన్నిహితంగా ఉండటం ద్వారా ఇది సంభవిస్తుంది.

బుండిబుగ్యో వైరస్ తో మరణించిన వ్యక్తి మృతదేహంతో ప్రత్యక్ష సంబంధం ఉన్న, ఖనన కార్యక్రమాలు చేసిన కూడా ఎబోలా వ్యాధి వ్యాప్తికి దోహదం చేస్తాయి. సంక్రమణ నుండి లక్షణాలు కనిపించే వరకు ముఖ్యం గా బుండిబుగ్యో వైరస్ కాల వ్యవధి 2 రోజుల నుండి 21 రోజుల వరకు వ్యక్తి వ్యాధి నిరోధక శక్తిని బట్టి రోగం బయటపడుతుంది.

ఎబోలా వ్యాధి లక్షణాలు ఎబోలా వ్యాధి లక్షణాలు అకస్మాత్తుగా కనిపించవచ్చు.వాటిలో జ్వరం, అలసట, నీరసం, కండరాల నొప్పి, తలనొప్పి, గొంతు నొప్పి ఉంటాయి. వీటి తర్వాత వాంతులు, విరేచనాలు, కడుపు నొప్పి, దద్దుర్లు, ఇంకా మూత్రపిండాలు, కాలేయ పనితీరు దెబ్బతినడం వంటి లక్షణాలు కనిపిస్తాయి. ఆరోగ్య, సంరక్షణ సిబ్బంది ఈ లక్షణాల పట్ల అప్రమత్తంగా ఉండటం చాలా ముఖ్యం.రక్తస్రావం ఒక సాధారణ లక్షణం అనే భావన ఉన్నప్పటికీ, ఇది అంత తరచుగా జరగదు. వ్యాధి ముదిరిన దశలో సంభవించవచ్చు. కొంతమంది రోగులలో వాంతి, మలంలో రక్తం పడటం, ముక్కు చిగుళ్ళ నుండి రక్తస్రావంతో సహా అంతర్గత, బాహ్య రక్తస్రావం జరగవచ్చు. సూదులు చర్మాన్ని గుచ్చిన ప్రదేశాలలో కూడా రక్తస్రావం జరగవచ్చు.

రోగ నిర్ధారణ

ఎబోలా వ్యాధిని మలేరియా, టైఫాయిడ్ జ్వరం, షిగెల్లోసిస్, మెనింజైటిస్, ఇతర వైరల్ హెమరేజిక్ జ్వరాల వంటి ఇతర అంటు వ్యాధుల నుండి వైద్యపరంగా వేరు చేసి గుర్తించడం కష్టం.ఎందుకంటే వ్యాధి యొక్క ప్రారంభ దశలో లక్షణాలు ఒకేలా ఉంటాయి.

చికిత్స సంవత్సరాలుగా, ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూ హెచ్ ఓ ), దాని భాగస్వాములు, రోగులకు సాధ్యమైనంత ఉత్తమమైన సంరక్షణను ఎలా అందించాలి. వారు బ్రతికే అవకాశాలను ఎలా పెంచాలి అనే విషయాలను వివరించే మార్గదర్శకాలను, శిక్షణను అభివృద్ధి చేశాయి. ఇదే ఆప్టిమైజ్డ్ సపోర్టివ్ కేర్ అని పిలువబడింది. రోగిని కోలుకోవడానికి ఉత్తమ మార్గంలో ఉంచే ఇతర విధానాలను కవర్ చేస్తుంది.

ప్రమాద కారకాలపై, వ్యక్తులు తీసుకోగల రక్షణ చర్యలపై అవగాహన పెంచడం మానవ వ్యాప్తిని తగ్గించడానికి ఒక ప్రభావవంతమైన మార్గం. ప్రమాదాన్ని తగ్గించేందుకు వీలుగా అనేక అంశాలపై దృష్టి పెట్టాలి.ఎబోలా రోగులతో దగ్గరి శారీరక సంబంధాన్ని నివారించాలి. త్వరితగతిన సంరక్షణ అందించడానికి, ఇంట్లో వ్యాధి వ్యాప్తిని నివారించడానికి, రోగులను నిర్దేశిత చికిత్సా కేంద్రంలో వేరుగా ఉంచాలి. ప్రజలకు వ్యాధి గురించి, అలాగే దాని వ్యాప్తిని ఎలా నియంత్రించాలో అనే విషయంపై పూర్తి అవగాహన ఉండాలి.

వ్యాప్తి నివారణ చర్యలలో భాగంగా మరణించిన వారికి సురక్షితమైన, గౌరవప్రదమైన అంత్యక్రియలు మెడికల్ టీమ్ సహాయం తో నిర్వహించడం , ఎబోలా వ్యాధి సోకిన వారితో సన్నిహితంగా మెలిగిన వారిని గుర్తించి 21



World Health Organization



రోజుల పాటు వారి ఆరోగ్యాన్ని పర్యవేక్షించడం, వ్యాధి మరింత వ్యాప్తి చెందకుండా, ఆరోగ్యవంతులను రోగుల నుండి వేరు చేయడం, వ్యాధి నిర్ధారణ అయిన వారికి సంరక్షణ అందించడం వంటివి ఉన్నాయి. మంచి పరిశుభ్రతను, శుభ్రమైన వాతావరణాన్ని పాటించడం కూడా చాలా ముఖ్యం.

ఆరోగ్య సంరక్షణ కేంద్రాలలో ఇన్ఫెక్షన్‌ను నియంత్రించడం

ఆరోగ్య సంరక్షణ సిబ్బంది, రోగుల వ్యాధి నిర్ధారణతో సంబంధం లేకుండా, వారికి చికిత్స అందించేటప్పుడు ఎల్లప్పుడూ ప్రామాణిక జాగ్రత్తలు తీసుకోవాలి . వీటిలో ప్రాథమిక చేతి పరిశుభ్రత, శ్వాసకోశ పరిశుభ్రత, వ్యక్తిగత రక్షణ పరికరాల వాడకం (వ్యాధి సోకిన పదార్థాల తుంపరలు లేదా ఇతర స్పర్శను నివారించడానికి), సురక్షితమైన ఇంజెక్షన్ పద్ధతులు మరియు సురక్షితమైన, గౌరవప్రదమైన మెడికల్ బృందంచే ఖనన పద్ధతులు ఉన్నాయి.ఎబోలా వ్యాధి ఉన్నట్లు అనుమానిస్తున్న లేదా నిర్ధారించబడిన రోగులకు చికిత్స అందిస్తున్న ఆరోగ్య సంరక్షణ సిబ్బంది, రోగుల రక్తం, శరీర ద్రవాలతో పాటు, దుస్తులు, పరుపుల వంటి కలుషితమైన ఉపరితలాలు లేదా వస్తువులతో సంబంధాన్ని నివారించడానికి అదనపు అంటువ్యాధి నియంత్రణ చర్యలను పాటించాలి.ప్రాణాలతో బయటపడిన వారి సంరక్షణ

కోలుకున్న వారందరికీ, వారి భాగస్వాములకు, కుటుంబాలకు గౌరవం, మర్యాద, కరుణ చూపించాలి. ఆర్థోఎబోలావైరస్ పరీక్షలో నెగటివ్ వచ్చిన కోలుకున్న రోగులను ఐసోలేషన్‌లో ఉంచవద్దని ప్రపంచ ఆరోగ్య సంస్థ ( డబ్ల్యూ హెచ్ ఓ ) సిఫార్సు చేస్తోంది. కోలుకున్న వారు వైద్యపరమైన, మానసిక పరిణామాల (సీక్వెలే) రెండింటితోనూ బాధపడవచ్చు. ఈ పరిణామాలను తగ్గించడానికి సంరక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం , సమాజంలో తిరిగి కలవడానికి మద్దతు ఇవ్వడం, కౌన్సెలింగ్, బయోలాజికల్ పరీక్షలు వంటి అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రభావిత దేశాలను ప్రోత్సహిస్తోంది... ముఖ్యంగా విదేశాల నుండి వచ్చే వారిపై నిఘా ఉండాలి, అంతర్జాతీయ విమానాశ్రయాలు ట్రాన్సిట్ హోల్టిలో వ్యాది కి గురికావచ్చు, కాని ఎయిర్ పోర్టు లో గంటల్లో వ్యాధి లక్షణాలు కనబడకపోవచ్చు. 21 రోజుల తర్వాత వ్యాధి లక్షణాలు బయటపడే అవకాశాలు ఉన్నాయి. ఇప్పుడు ఉన్న ఆర్థిక ఇబ్బందుల రిత్యా ముందు జాగ్రత్త పేరుతో విదేశాల నుంచి వచ్చే వారిని 21 రోజులు కోరంటైన్ ( ఎవరిని కలవకుండా ) పెట్టడం సాధ్యం కాదు గడచిన 21 రోజుల్లో వ్యాధి గురి అయినా తెలియక ఇతరులతో ఎలాంటి ముందస్తు జాగ్రత్తలు లేకుండా సహజంగా జీవించడం కూడా వ్యాధి విస్తరణకు మూల కారణం అవుతుంది. మనకు సంబంధం లేకుండా ఎక్కడో దేశాల మధ్య యుద్ధం జరుగుతోంది కాని ధరల పెరుగుదాలతో మనమందరం ఆర్థిక ఇబ్బందులు గురవుతున్నాం. రాబోయే రోజుల్లో ఇలాంటి వైరస్ పట్ల ఎవరికి వారు ఎప్పటికప్పుడు ఆరోగ్య సంస్థ సూచనలను పాటిస్తూ చాలా అప్రమత్తంగా ఉండాలి. పెద్ద గబ్బిలాలు ఉన్న అటవీ ప్రాంతాలు, పడుపాడిన భవనాలు, గబ్బిలా లు ఉన్న ఏరియాకు దూరంగా ఉండాలి. వ్యక్తిగత స్వీయ నియంత్రణనే ఆరోగ్య రక్ష.

# కాకినాడ చంద్రిక థియేటర్ సమీపంలో 17 ఏళ్ల బాలిక అనుమానాస్పద మృతి

కాకినాడ ,(కింగ్ )

జగన్నాధపురానికి చెందిన ములగపాటి సందీప్ 17 సంవత్సరాలు తమ కుమార్తెనీ కంపా లాఫి నీ 17 సంవత్సరాలు ఉరివేసి చంపేశాడు అంటూ ఆరోపణ చేస్తున్న కుటుంబ సభ్యులు సమాచారం అందుకున్న స్థానిక వన్ టౌన్ సీఐ నాగ దుర్గారావు, ఎస్సై, పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు సందీప్ ని అదుపులోకి తీసుకున్న వన్ టౌన్ పోలీసులు వన్ టౌన్ పోలీస్ స్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న కుటుంబ సభ్యులు న్యాయం జరిగే వరకూ మార్చురీ నుంచి తమ బిడ్డను తీసుకెళ్లేది లేదంటూ పోలీస్ స్టేషన్ వద్దకు చేరుకున్న కుటుంబ సభ్యులు గత ఏడు నెలలుగా లాఫి, సందీప్ ఇద్దరు మధ్య జరుగుతున్న ప్రేమ వ్యవహారం గతంలో ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ లో కంప్లైంట్ చేసిన తల్లిదండ్రులు వీరిద్దరూ మైనర్లు కావడంతో వారికి సద్ది చెప్పి పోలీసులు పంపించారని తెలుపుతున్న తల్లిదండ్రులు తమ కుమార్తె లాఫిని కావాలనే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరిస్తారని తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు



# అగ్ని ప్రమాద బాధితులకు ఏలూరు ఎంపీ పుట్టమహేష్ కుమార్ ఆర్థిక సాయం

ముదినేపల్లి ,(కింగ్ )

ముదినేపల్లి మండలం చిన్న కామన పూడి గ్రామంలో తెలుగుదేశం పార్టీ ముదినేపల్లి ప్రధాన కార్యదర్శి శ్రీ నున్న సాయికుమార్ సత్యనారాయణకు ఇల్లు అగ్ని ప్రమాదానికి గురై విషయం తెలుసుకొని ఏలూరు ఎంపీ పొట్ట మహేష్ కుమార్ యాదవ్ వారిని పోరు ద్వారా పరామర్శించి తీవ్ర విచారం వ్యక్తం చేశారు ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి తమ ప్రగాఢ సంఘీభావాన్ని తెలియజేశారు ఎంపీ ఆదేశాల మేరకు నున్న అశోక్ గజపతిరాజు నున్న సాయికుమార్ కి సత్యనారాయణకి 20వేల ఆర్థిక సహాయం అందజేశారు



# పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్

విశాఖపట్నం,(కింగ్ )

జగదాంబ థియేటర్ వెనుక ఉన్న సూర్యాబాగ్ జోన్-4 కార్యాలయంలో నిర్వహించిన పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో దక్షిణ నియోజకవర్గ శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ పాల్గొని నియోజకవర్గ ప్రజల నుండి వివిధ సమస్యలు, వినతులు స్వీకరించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ ప్రాంతాల్లో ఎదుర్కొంటున్న తాగునీటి సరఫరా, డ్రైనేజీ, రహదారులు, పారిశుద్ధ్యం, వీధి దీపాలు, సంక్షేమ పథకాలు మరియు ఇతర పౌర సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చారు. ప్రతి ఫిర్యాదిని తెలుసుకొని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ సంబంధిత అధికారులతో వెంటనే చర్చించి సమస్యల పరిష్కారానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకొని వాటి పరిష్కారానికి కృషి చేయడం ప్రజాప్రతినిధుల బాధ్యత అని అన్నారు. తమ దృష్టికి వచ్చిన ప్రతి సమస్యను ప్రాధాన్యతతో పరిశీలించి పరిష్కరించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమం, అభివృద్ధిని లక్ష్యంగా చేసుకొని పనిచేస్తోందని, ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే ప్రభుత్వ ధ్యేయమని పేర్కొన్నారు. సమస్యల పరిష్కారంలో అధికారులు ఎలాంటి అలసత్వం ప్రదర్శించకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రజలకు ఎప్పుడూ అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ హామీ ఇచ్చారు.



# వెన్నుపోటుకు రెండేళ్ల నిరసన

# భారీర్యాలీ -కదం తొక్కిన వైసీపీ శ్రేణులు!

కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజం... మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి

డా. వైఎస్సార్ విగ్రహాన్ని మళ్లీ ప్రతిష్టిస్తాం

శిల్పా రవిరెడ్డి సవాల్

రాష్ట్రంలో అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలు

పేట్రేగిపోతున్నాయని, ప్రజలకు అండగా..

వైసీపీ







నంద్యాల ,(కింగ్ )

నంద్యాలలో కూటమి ప్రభుత్వ వైఖరిపై వైఎస్సార్సీపీ పోరుబాట పట్టింది. చంద్రబాబు నాయుడి నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం ప్రజలను, రైతులను, యువతను వంచించి రెండేళు పూర్తయిందంటూ వైఎస్సార్సీపీ శ్రేణులు భారీ నిరసన ర్యాలీ చేపట్టాయి. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఆదేశాలు, మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి పిలుపు మేరకు నంద్యాల జిల్లా కేంద్రంలో "వెన్నుపోటుకు రెండేళ్లు" పేరిట ఈ నిరసన కార్యక్రమం మిన్నంటింది. మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి కార్యాలయం నుండి శ్రీనివాస సెంటర్ వరకు వేలాది మంది కార్యకర్తలతో భారీ ర్యాలీ నిర్వహించారు. శ్రీనివాస సెంటర్ వద్ద దివంగత ముఖ్యమంత్రి డా. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కూటమి ప్రభుత్వ మోసాలకు నిరసనగా నాయకులు ఎడ్లబండ్లు ఎక్కి, గాడిదలపై పచ్చ గుడ్డలు కప్పి వినూత్న రీతిలో తమ నిరసనను వ్యక్తం చేశారు. ఈ భారీ నిరసన కార్యక్రమంలో మాజీ ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి, సీఈసీ సభ్యులు పీపీ నాగిరెడ్డి, సాయినాథ్ రెడ్డి, రామలింగారెడ్డి, శ్రీశైలం నియోజకవర్గ పరిశీలకుడు పీపీ మధుసూధన్ రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి రత్నబాబు చౌదరి, రాష్ట్ర మహిళా విభాగం కార్యదర్శి శశికళారెడ్డి, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ మాబున్నీసా, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్లు పురుషోత్తం రెడ్డి, విజయశేఖర్ రెడ్డి, మహేశ్వరరెడ్డి, ఎంపీపీలు శెట్టి ప్రభాకర్, ఆర్థర్ సైమన్, వైసీపీ నంద్యాల, గోస్పాడు మండలాల అధ్యక్షులు బసవేశ్వరరెడ్డి, రాజశేఖర్ రెడ్డి, వైసీపీ నాయకులు ప్రహల్లాదరెడ్డి, రామసుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్టీ సెల్ సెక్రెటరీ శంకర్ నాయక్, జిల్లా కార్యవర్గ సభ్యులు, నంద్యాల నియోజకవర్గ కార్యవర్గ సభ్యులు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎంపీటీసీలు, మాజీ కౌన్సిలర్ లు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు.

కూటమి ప్రభుత్వ తీరుపై మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు నిప్పులు చెరిగారు

అధికారంలోకి వస్తే ఆడబిడ్డ నిధి కింద 1500 రూపాయలు, నిరుద్యోగ భృతి కింద 3000 రూపాయలు, తల్లికి వందన కింద 15 వేలు ఇస్తామని చెప్పి ఇప్పుడు లబ్ధిదారులను కుదించి ప్రజలను వంచించారని మండిపడ్డారు. గత వైసీపీ ప్రభుత్వంలో రైతులకు మద్దతు ధర ఇచ్చి పంటలు కొనుగోలు చేస్తే.. నేడు కూటమి ప్రభుత్వంలో రైతులకు యూరియా, సాగునీరు అందక రోడెక్కి నిరసనలు చేయాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. 'అన్నదాత సుఖీభవ' కింద 20 వేలు ఇస్తామని చెప్పి మోసం చేశారని ధ్వజమెత్తారు. రాష్ట్రంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరిచారని.. అభివృద్ధిని గాలికి వదిలేసి ప్రభుత్వ కార్యాలయాల్లో అవినీతికి తెరలేపారని విమర్శించారు. డీఎస్సీ స్పోర్ట్స్ కోటా అవినీతిపై విచారణ జరపాలని డిమాండ్ చేశారు.

డా. వైఎస్సార్ విగ్రహాన్ని మళ్లీ ప్రతిష్టిస్తాం: శిల్పా రవిరెడ్డి సవాల్.

నంద్యాల శ్రీనివాస సెంటర్లో డా. వైఎస్సార్ విగ్రహాన్ని ధ్వంసం చేయడంపై శిల్పా రవిరెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి విధ్వంసాలు కూటమి ప్రభుత్వంలోనే జరగడం శోచనీయమన్నారు.

"విగ్రహ విధ్వంసం జరిగిన చోటే.. నంద్యాల ప్రజల సాక్షిగా డా. వైఎస్సార్ కాంస్య విగ్రహాన్ని పునఃప్రతిష్ఠించి తీరుతా. ఎవరైనా అడ్డుకుంటే ఊరుకునేది లేదు. ప్రభుత్వం బాధ్యత తీసుకోకపోతే నా సొంత ఖర్చులతోనే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తానని శిల్పా రవిచంద్రకిషోర్ రెడ్డి సవాల్ చేశారు. అధికార బలంతో వైఎస్సార్ కళ్యాణ మండపం, శిల్పా సహకార్ సూపర్ మార్కెట్ దుకాణాలను లాక్కున్నారని.. శిల్పా సేవా కార్యక్రమాలను అడ్డుకోవాలని చూస్తే ప్రజలే బుద్ధి చెబుతారని హెచ్చరించారు. జర్నలిస్టులకు ఇస్తామన్న 5 సెంట్ల ఇళ్ల స్థలాల హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. రాబోయే రోజుల్లో వైఎస్సార్సీపీ మళ్లీ అధికారం చేపట్టడం ఖాయమని, కార్యకర్తలు ధైర్యంగా ప్రజా సమస్యలపై పోరాడాలని పిలుపునిచ్చారు.

అనంతరం జరిగిన బహిరంగ సభలో ఎమ్మెల్సీలు ఇసాక్ బాష, కల్పలతా రెడ్డి కూటమి ప్రభుత్వ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. సూపర్ సిక్స్ హామీలను నెరవేర్చలేదని, ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చారని విమర్శించారు. రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేశారని, ప్రధానంగా రైతులు, యువత, మహిళలకు ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదని ఆరోపించారు. రాష్ట్రంలో అవినీతి, అరాచకాలు, దౌర్జన్యాలు పేట్రేగిపోతున్నాయని, ప్రజలకు వైసీపీ అండగా నిలుస్తుందని పేర్కొన్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు వైసీపీ భలోపేతాలనికి అహర్నిషలు పనిచేయాలని రాన్ను రోజుల్లో వైసీపీ అధికారం చేపట్టడం జరుగుతుందని భరోసానిచ్చారు. రెండేళ్ల పాలనలో కూటమి ప్రజలకు చేసిన వెన్నుపోటును విస్తృతంగా ప్రచారం చేయాలని కూటమి ప్రభుత్వాన్ని గద్దె దింపాలని పిలుపునిచ్చారు.

# ఎర్ర మట్టి మాఫియా పైశాచిక ఆనందం.

రైతుల బాధలు వర్ణనాతీతం

పట్టించుకోని సంబంధిత అధికారులు.

జిల్లా కలెక్టర్లర్ దగ్గరకు వెళ్ళాలి అని అనుకుంటున్న రైతులు గ్రామ ప్రజలు

మహానంది ,(కింగ్ )

రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్న ఎర్రమట్టి మాఫియా. మహానంది మండలం గోపవరం గ్రామంలోనీ ఓ వ్యవసాయ భూమి నుండి ఎర్రమట్టి అక్రమ రవాణా జరుగుతున్న విషయం వార్తాపత్రికల్లో,





సోషల్ మీడియాలలో వస్తున్న విషయం తెలిసిందే, అధికారులు ఎవరూ పట్టించుకోకపోవడంతో ఇష్టానుసారంగా ఎర్రమట్టి మాఫియా పైశాచిక ఆనందం పొందుతుందని రైతులు వాపోతున్నారు. నేడు తాజాగా ఆచార్యా ఎన్జీ రంగా వ్యవసాయ కళాశాల సమీపంలోని కాశిరెడ్డి నాయన దగ్గర ఉన్న పిల్లకాలువగుండా ఎర్ర మట్టి తరలించుకుంటూ రాత్రివేళ రైతులు ఎవరూ లేని సమయంలో ఓ మట్టి కుప్పను దారికి అడ్డంగా విడిచిపెట్టి వెళ్లడంతో రైతులు పండించుకున్న పంటను రవాణా చేసుకునేందుకు ఇబ్బందికరంగా ఉందని, రెండు కిలోమీటర్ల మేర రైతులు అరటి గెలలు, మునక్కాయల మూటలు మోసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని, మట్టి తరలించే వారికి ఉదయం నుండి చెబుతూనే ఉన్న నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరిస్తున్నారని రైతులు మండిపడుతున్నారు. మండలంలోని అధికారుల సైతం సమస్యను తెలియజేసిన ఏ ఒక్క అధికారి పట్టించుకోవడంలేదని రైతులు తెలుపుతున్నారు. అదేవిధంగా రోడ్డు మొత్తం నాశనం చేశారని రాత్రింబవళ్లు తేడా లేకుండా ఎర్రమట్టి తరలిస్తున్న ఏ ఒక్క అధికారి తెలిసి తెలియనట్టు వ్యవహరించడంపై రైతులు మండిపడుతున్నారు. వ్యవసాయాన్ని కొల్లగొట్టేందుకే మట్టి మాఫియా, మండలంలోని పలువురు అధికారులు పాల్పడుతున్నారని, ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు స్పందించి ఎర్రమట్టి మాఫియాకు, సహకరిస్తున్న పలువురు మండల అధికారులపై చర్యలు తీసుకోవాలని చుట్టుపక్కల రైతులు కోరుతున్నారు.

# యోగాను నిత్యజీవితంలో భాగంగా చేసుకుని ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలి

జూన్ 21న లక్ష మందితో జిల్లా వ్యాప్తంగా భారీ యోగా కార్యక్రమం

యోగాంధ్ర-2026 విజయవంతానికి ప్రజలందరూ భాగస్వాములు కావాలి

జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పిలుపు

నంద్యాల ,(కింగ్ )



రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న యోగాంధ్ర-2026 కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మహానంది దేవస్థానం ప్రాంగణంలో నిర్వహించిన సామూహిక యోగా కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, యోగా సాధకులు, విద్యార్థులు, యువత, ప్రభుత్వ ఉద్యోగులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు మరియు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొని యోగాభ్యాసం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ యోగా ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ప్రశాంతత, ఏకాగ్రత పెంపొందుతాయని తెలిపారు. నిత్యం 30 నుంచి 45 నిమిషాల పాటు యోగాభ్యాసం చేయడం ద్వారా ఒత్తిడి తగ్గి ఆరోగ్యవంతమైన జీవనశైలి అలవడుతుందని పేర్కొన్నారు. వ్యక్తిగత, వృత్తిపరమైన జీవితాల్లో సమతుల్యత సాధించడంలో యోగా కీలక పాత్ర పోషిస్తుందని, నాయకత్వ లక్షణాలు, జట్టు భావన వంటి విలువలను కూడా పెంపొందిస్తుందని వివరించారు. జూన్ 21న జరగనున్న అంతర్జాతీయ యోగా దినోత్సవం నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం యోగాంధ్ర-2026 కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహిస్తోందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల సంకల్పంతో జూన్ 7న ప్రారంభమైన ఈ కార్యక్రమాలు జూన్ 21 వరకు గ్రామ, వార్డు, మండల, జిల్లా స్థాయిల్లో నిరంతరాయంగా కొనసాగుతున్నాయని తెలిపారు. యోగాపై ఆసక్తి కలిగిన ప్రతి ఒక్కరూ యోగాంధ్ర యాప్ ద్వారా నమోదు చేసుకొని అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సిద్ధం కావాలని కలెక్టర్ ప్రజలకు పిలుపునిచ్చారు. జిల్లాలో ఇప్పటికే శ్రీశైలం దేవస్థానం, మహానంది దేవస్థానాల్లో యోగా కార్యక్రమాలను విజయవంతంగా నిర్వహించినట్లు తెలిపారు. జూన్ 17న జిల్లాకు కేటాయించిన ప్రత్యేక థీమ్ ఆధారంగా యోగాంధ్ర అసోసియేషన్ సభ్యులందరితో కలిసి ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు వెల్లడించారు. అలాగే జూన్ 21న జిల్లా వ్యాప్తంగా గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు సుమారు ఒక లక్ష మందితో భారీ యోగా కార్యక్రమం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సందర్భంగా యోగా ప్రదర్శన ఇచ్చిన మహిళా బృందాన్ని కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించారు. యోగా శిక్షణ అందించిన రమ్యతో పాటు ప్రదర్శనలో పాల్గొన్న ఐదుగురు సభ్యులు మహిళలే కావడం విశేషమని పేర్కొన్నారు. మహిళల భాగస్వామ్యాన్ని ప్రోత్సహించే ఉద్దేశంతో ఈ ప్రత్యేక ప్రదర్శన ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జాతీయ స్థాయి యోగా పోటీల్లో ప్రతిభ కనబరిచి ఛాంపియన్‌గా నిలిచిన వందితను కలెక్టర్ ప్రత్యేకంగా అభినందించి, యువతకు ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. వర్షం కురుస్తున్నప్పటికీ ఉదయం నుంచే కార్యక్రమాన్ని సమర్థవంతంగా నిర్వహించిన తహసీల్దార్, ఎంపీడీవో, ఆర్డీవో, మహానంది దేవస్థానం ఈఓ, జిల్లా యంత్రాంగం, ఆయుష్ మరియు వైద్య బృందాలకు, అలాగే కార్యక్రమ విజయవంతానికి నాయకత్వం వహించిన జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్‌కు కలెక్టర్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మహానంది క్షేత్రంలో నిర్వహించిన ఈ యోగా కార్యక్రమం పాల్గొన్న వారిలో ఆరోగ్య చైతన్యాన్ని పెంపొందించడంతో పాటు యోగాపై మరింత ఆసక్తిని కలిగించిందని కలెక్టర్ పేర్కొన్నారు.

# సిబ్బంది సంక్షేమానికి అధిక ప్రాధాన్యత.

పోలీసు సిబ్బంది సమస్యల పరిష్కారమే లక్ష్యంగా "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే)

ు స్వయంగా సిబ్బంది అర్జీలను స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించాలని అధికారులకు ఎస్పీ ఆదేశం

ు క్రైమ్ న్యూస్ నంద్యాల



పోలీసు సిబ్బంది సంక్షేమానికి తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని నంద్యాల జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ (ఎస్పీ) సునీల్ షోరాణ్ పేర్కొన్నారు. పోలీస్ సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా నేడు జిల్లా పోలీసు కార్యాలయంలో ఆయన "పోలీస్ సంక్షేమ దివస్" (గ్రీవెన్స్ డే) కార్యక్రమాన్ని నిర్వహించారు.

ుఈ కార్యక్రమానికి నంద్యాల జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లు, విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న పోలీసు సిబ్బంది, హోంగార్డులు హాజరై, తమ వ్యక్తిగత, వృత్తిపరమైన సమస్యలను ఎస్పీ కి విన్నవించుకున్నారు. ుసిబ్బంది నుండి వినతులను స్వయంగా స్వీకరించిన జిల్లా ఎస్పీ , వారి సమస్యలను సమగ్రంగా అడిగి తెలుసుకున్నారు. బాధితుల సమస్యలపై సత్వరమే తగు పరిష్కార చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా ఆయన సిబ్బందికి భరోసా కల్పించారు. అంతేకాకుండా, ఆయా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని సంబంధిత పోలీస్ ప్రధాన కార్యాలయ అధికారులను ఎస్పీ గారు అక్కడికక్కడే ఆదేశించారు. ుఈ సందర్భంగా జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్ మాట్లాడుతూ ు"నిరంతరం విధి నిర్వహణలో నిమగ్నమయ్యే పోలీసు సిబ్బంది మానసిక ప్రశాంతత, వారి సంక్షేమం మాకు ముఖ్యం. 'పోలీస్ వెల్ఫేర్ డే' ద్వారా సిబ్బంది సమస్యలపై సత్వర చర్యలు తీసుకుని పరిష్కరిస్తున్నాం. విధుల్లో సిబ్బంది ఎలాంటి ఇబ్బందులు పడకుండా వారి సమస్యలను తొలగించడం ద్వారా, వారు ప్రజలకు మరింత మెరుగైన, నాణ్యమైన సేవలు అందించేలా చేయడమే మా ప్రధాన లక్ష్యం." ుఈ కార్యక్రమంలో జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# 32వ స్వర్ణ వార్డును పరిశీలించిన కలెక్టర్ జి. రాజకుమారి

## స్వర్ణ వార్డు సేవలపై సమీక్ష.. ఫిర్యాదులను గడువులోగా పరిష్కరించాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం

## ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులందరికీ చేరేలా చర్యలు తీసుకోవాలి

## జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి గణియా

నంద్యాల ,(కింగ్ )



ప్రజలకు ప్రభుత్వ సేవలు మరింత సమర్థవంతంగా, పారదర్శకంగా అందుతున్నాయో లేదో తెలుసుకునేందుకు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి శుక్రవారం నంద్యాల పట్టణంలోని 32వ స్వర్ణవార్డు సచివాలయాన్ని ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా స్వర్ణ వార్డులో అందిస్తున్న వివిధ పౌర సేవలు, ప్రజల నుండి స్వీకరిస్తున్న దరఖాస్తుల పరిష్కార విధానం, రికార్డుల నిర్వహణ, సిబ్బంది హాజరు తదితర అంశాలను కలెక్టర్ క్షుణ్ణంగా పరిశీలించారు.

స్వర్ణవార్డులో ప్రజలకు అందుబాటులో ఉన్న సేవల వివరాలు, సంక్షేమ పథకాల అమలు తీరు, ఫిర్యాదుల నమోదు మరియు పరిష్కార వ్యవస్థపై సంబంధిత సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ప్రజలు తమ సమస్యల పరిష్కారం కోసం స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు ఆశ్రయిస్తున్నందున ప్రతి దరఖాస్తును నిర్దేశిత గడువులోగా పరిష్కరించి, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలని, అర్హులైన ప్రతి లబ్ధిదారునికి పథకాల ప్రయోజనాలు చేరేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. స్వర్ణవార్డు పరిధిలోని కుటుంబాల వివరాలు, పథకాల అర్హతలు, సేవల డెలివరీ స్థితిగతులపై ఎప్పటికప్పుడు సమాచారాన్ని నవీకరించాలని సూచించారు. స్వర్ణవార్డులో నిర్వహిస్తున్న రికార్డులు, ఫైళ్ల నిర్వహణ, కార్యాలయ పరిశుభ్రత, ప్రజలకు అందుబాటులో ఉంచిన సౌకర్యాలను పరిశీలించిన కలెక్టర్, కార్యాలయ ప్రాంగణాన్ని పరిశుభ్రంగా ఉంచడంతో పాటు ప్రజలకు మర్యాదపూర్వకంగా సేవలు అందించాలని సిబ్బందికి సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారంలో నిర్లక్ష్యానికి తావులేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. ఈ సందర్భంగా స్వర్ణ వార్డుకు వచ్చిన పలువురు స్థానికులతో కలెక్టర్ ప్రత్యక్షంగా మాట్లాడి వారి సమస్యలు, అవసరాలు తెలుసుకున్నారు. అందిన వినతులను సంబంధిత శాఖల అధికారులు వెంటనే పరిశీలించి తగిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సేవలు స్వర్ణ గ్రామ, స్వర్ణ వార్డు సచివాలయాల ద్వారానే చేరుతున్నందున ప్రజల విశ్వాసాన్ని మరింత పెంపొందించేలా అధికారులు, సిబ్బంది కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

# "రెండేళ్ల నమ్మకం - అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

## ప్రజలకు చేరువైన ప్రభుత్వ విజయాలను విస్తృతంగా చాటాలి

## జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్

నంద్యాల ,(కింగ్ )




రాష్ట్ర ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహిస్తున్న "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాలను జిల్లాలో విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సూరజ్ ధనుంజయ్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం టేక్కే మార్కెట్ యార్డులో ఈ నెల 17వ తేదీన జరగనున్న "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమ ఏర్పాట్లపై జాయింట్ కలెక్టర్ క్షేత్ర స్థాయిలో సమీక్షించారు. జాయింట్ కలెక్టర్ వెంట నంద్యాల ఆర్డీఓ విశ్వనాథ్, మున్సిపల్ కమీషనర్ శేషన్న, సిపిఓ ఓబులేసు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 17వ తేదీన ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న "రెండేళ్ల నమ్మకం – అభివృద్ధి, సంక్షేమం" కార్యక్రమాన్ని అన్ని శాఖల అధికారులు పరస్పర సమన్వయంతో ముందస్తు ఏర్పాట్లను పూర్తిచేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జాయింట్ కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం గత రెండేళ్లలో అమలు చేసిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాల ఫలితాలను ప్రజలకు విస్తృతంగా తెలియజేసేలా కార్యక్రమాన్ని నిర్వహించాలన్నారు. అదే విధంగా సభా ప్రాంగణంలో పారిశుధ్యం, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్లు, నిరంతర విద్యుత్ సరఫరా, ఎల్ఈడి స్క్రీన్లు, వైద్య శిబిరాలు, రవాణా సదుపాయాలు తదితర అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

# రైతులకు ఎరువుల పంపిణీలో పారదర్శకతకు ప్రాధాన్యం ఇవ్వాలి

## ఎరువుల విక్రయ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా

నంద్యాల ,(కింగ్ )



రైతులకు ఎరువుల పంపిణీ ప్రక్రియను పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మహానంది మండలం బుక్కాపురం గ్రామంలో ఉన్న బైసాని ట్రేడర్స్ ఎరువులు, యూరియా విక్రయ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎరువుల పంపిణీకి వినియోగిస్తున్న ఏపీ ఎయిమ్స్ 2.0 (ఆగ్రో×మీా 2.0) ఆన్‌లైన్ యాప్ పనితీరును కలెక్టర్ స్వయంగా పరిశీలించారు. రైతులకు ఎరువులు ఎలా పంపిణీ చేస్తున్నారనే అంశంపై వివరాలు తెలుసుకొని, అందుబాటులో ఉన్న యూరియా, డీఏపీ తదితర ఎరువుల నిల్వలు, స్టాక్ రిజిస్టర్లు, ఆన్‌లైన్ రికార్డులను తనిఖీ చేశారు. ముఖ్యంగా స్టాక్ నమోదు, పంపిణీ విధానం, రైతుల వివరాల నమోదు ప్రక్రియలో ఎలాంటి లోపాలు లేకుండా చూడాలని సూచించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఏపీ ఎయిమ్స్ 2.0 యాప్ ద్వారా రైతులకు యూరియా, డీఏపీ ఎరువుల పంపిణీ జరుగుతోందన్నారు. రైతులు ఎరువులు కొనుగోలు చేయడానికి ఆధార్ కార్డుతో డీలర్ వద్దకు వెళ్లాల్సి ఉంటుందని తెలిపారు. డీలర్ లాగిన్ అయిన అనంతరం రైతు ఆధార్ నంబర్ నమోదు చేయగా, రైతు మొబైల్ ఫోన్‌కు ఓటీపీ వస్తుందని, ఆ ఓటీపీ నమోదు చేసిన తర్వాత రైతుకు సంబంధించిన భూ విస్తీర్ణం, సాగు చేస్తున్న పంటలు, అవసరమైన ఎరువుల వివరాలు స్క్రీన్‌పై ప్రదర్శితమవుతాయని వివరించారు. ప్రభుత్వం నిర్ణయించిన పరిమితి మేరకు రైతులకు అవసరమైన యూరియా, డీఏపీ ఎరువులు అందజేస్తారని కలెక్టర్ తెలిపారు. రైతులు ఎరువుల కోసం డీలర్ల వద్దకు వెళ్లే ముందు తమ గ్రామంలోని రైతు సేవా కేంద్రం (ఆర్ఎస్‌కే) ఇంచార్జ్‌ను సంప్రదించి, ఈ–క్రాప్‌లో నమోదైన పంట వివరాలను తప్పనిసరిగా పరిశీలించుకోవాలని సూచించారు. ఒకవేళ పంట మార్పిడి జరిగి ఉంటే, సంబంధిత వివరాలను సవరించి నమోదు చేయించుకోవాలని తెలిపారు. అదేవిధంగా ఇతర మండలాలు లేదా ఇతర ప్రాంతాల్లోని డీలర్ల వద్ద ఎరువులు పొందాలనుకునే రైతులు ముందుగానే ఆర్ఎస్‌కే ఇంచార్జ్ ద్వారా సంబంధిత డీలర్ల పేర్లను తమ ఖాతాలో జోడించుకోవాలని సూచించారు. ఆర్ఎస్‌కే ఇంచార్జ్ ధృవీకరించి ఆమోదించిన పంట వివరాలు మాత్రమే డీలర్ లాగిన్‌లో కనిపిస్తాయని, వివరాలు ఆమోదం పొందని పక్షంలో రైతుల సమాచారం డీలర్‌కు అందుబాటులో ఉండదని పేర్కొన్నారు. రైతులకు ఎరువుల కొరత లేకుండా తగిన నిల్వలు అందుబాటులో ఉంచాలని, పంపిణీ ప్రక్రియలో పూర్తి పారదర్శకత పాటించాలని, ప్రభుత్వ నిబంధనలను ఖచ్చితంగా అమలు చేయాలని కలెక్టర్‌హొ సంబంధిత అధికారులకు, డీలర్లకు సూచించారు. వ్యవసాయ శాఖ జెడి వెంకటేశ్వర్లు ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది

# జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి

## పాఠశాల పునఃప్రారంభ వేడుకల్లో పాల్గొన్న కలెక్టర్

## విద్యార్థులకు పుష్పాలతో ఘన స్వాగతం

## విద్యా నాణ్యత, మౌలిక సదుపాయాలపై ప్రత్యేక దృష్టి

## - తిమ్మాపురం జెడ్పీహెచ్ఎస్‌ను పరిశీలించిన కలెక్టర్

నంద్యాల ,(కింగ్ )



రాష్ట్రవ్యాప్తంగా పాఠశాలలు పునఃప్రారంభమైన సందర్భంగా శుక్రవారం మహానంది మండలం తిమ్మాపురం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (జెడ్పీహెచ్ఎస్)ను జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సందర్శించారు. కొత్త విద్యా సంవత్సరానికి హాజరైన విద్యార్థులకు పుష్పాలు అందజేసి ఆప్యాయంగా స్వాగతం పలికారు. విద్యార్థులతో మమేకమై వారి విద్యాభ్యాసం, పాఠశాలలో అందుతున్న సౌకర్యాలు, విద్యా వాతావరణం గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం విద్యారంగ అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించేందుకు కట్టుబడి పనిచేస్తోందని తెలిపారు. ప్రతి విద్యార్థి క్రమం తప్పకుండా పాఠశాలకు హాజరవుతూ విద్యపై పూర్తి దృష్టి సారించాలని సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాలలో ఆరవ తరగతిలో కొత్తగా చేరిన విద్యార్థులకు గులాబీ పువ్వులు అందించి ఆత్మీయంగా స్వాగతం పలికారు. అనంతరం విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశమై పిల్లలను ప్రతిరోజూ క్రమం తప్పకుండా పాఠశాలకు పంపించాలని కోరారు. విద్యార్థుల విద్యాభివృద్ధిలో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొన్నారు. విద్యార్థులకు అందించాల్సిన సర్వేపల్లి రాధాకృష్ణ విద్యార్థి మిత్ర (ఎస్ఆర్‌కేవీఎం) కిట్లను ఎలాంటి జాప్యం లేకుండా పంపిణీ చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ఈ కిట్లలో పాఠ్యపుస్తకాలు, యూనిఫాంలు, బెల్ట్‌లు, షూస్ తదితర విద్యా సామగ్రి విద్యార్థులకు అందజేయబడుతుందని తెలిపారు.

అనంతరం పాఠశాల ఆవరణను క్షుణ్ణంగా పరిశీలించిన కలెక్టర్, పరిశుభ్రత, తాగునీటి సౌకర్యం, మరుగుదొడ్ల నిర్వహణ, మధ్యాహ్న భోజన పథకం అమలు వంటి అంశాలను పరిశీలించి సంబంధిత సిబ్బందికి అవసరమైన సూచనలు చేశారు. కిచెన్ షెడ్‌ను సందర్శించి పరిశుభ్రత ప్రమాణాలు పాటిస్తున్నారా అనే విషయాన్ని అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు అందించే భోజనం నాణ్యత, పరిశుభ్రత విషయంలో ఎటువంటి నిర్లక్ష్యం ఉండరాదని స్పష్టం చేశారు.

అలాగే పాఠశాలలో ఏర్పాటు చేసిన ఆర్.ఓ. తాగునీటి వ్యవస్థ పనితీరును పరిశీలించారు. ఆర్.ఓ. ప్లాంట్‌ను సక్రమంగా నిర్వహిస్తూ విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీటిని అందిస్తున్నందుకు సిబ్బందిని అభినందించారు. పాఠశాల మరుగుదొడ్ల నిర్వహణను కూడా పరిశీలించి, విద్యార్థులకు అవసరమైన అన్ని పారిశుధ్య సదుపాయాలు నిరంతరం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. పాఠశాల ఆవరణ విశాలంగా ఉండటంతో పెద్ద ఎత్తున మొక్కలు నాటి హరిత వాతావరణాన్ని పెంపొందించాలని సూచించారు. పాఠశాల ప్రాంగణాన్ని పచ్చదనంతో నింపేందుకు ప్రత్యేక కార్యాచరణ చేపట్టాలని అధికారులకు ఆదేశించారు. కొత్త విద్యా సంవత్సరాన్ని ఉత్సాహంగా ప్రారంభించిన విద్యార్థులందరికీ జిల్లా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేస్తూ, క్రమశిక్షణ, పట్టుదల, లక్ష్యసాధనతో ముందుకు సాగి విద్యా రంగంలో ప్రతిభ కనబరచాలని ఆకాంక్షించారు.

"This newspaper/periodical is published by KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH from D. NO. 24-11/2-14, LANKAVARI VEEDHI, BHAVAJIPETA, 4TH LINE, NEAR MAHALAXMIGUDI, VIJAYAWADA, KRISHNA, ANDHRA PRADESH - 520003.on behalf of KALIDINDI RAJA JAGADESHWAR SANTOSH, edited by RAGHURAMA RAJU KALIDINDI and printed by PETTA VENKATA SURYANARAYANA at SREE SESHASAI ENTERPRISES. 3-88, CHANDRA THEATRE, MAIN ROAD, GOSALA, KRISHNA, ANDHRA PRADESH - 521151."